JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 282 01 సోమవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## బస్టాండ్ పనులు వేగవంతం చేయాలి

జనసైన్యం సిటీ

మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల వ్యయంతో చేపట్టనున్న అదనపు ప్లాట్‌ఫారాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలు--2027 నిర్వహణ కోసం ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిందని, కుంభమేళాను తలపించే స్థాయిలో పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు.కోట్లాది మంది భక్తులు పుష్కరాలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామం నుంచి పుష్కర క్షేత్రాలకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు బస్టాండ్లను ఆధునికీకరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని



పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన తరహాలోనే పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతామని తెలిపారు.గత పదేళ్లలో కొత్త బస్సుల కొనుగోలు, నియామకాలు, డిపోల ఏర్పాటు వంటి అంశాలను విస్మరించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టిందన్నారు. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు, డిపోల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు దాదాపు 310 కోట్ల జీరో టికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తుండగా, బస్సులు దాదాపు 35 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించే దిశగా బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. కార్మికులు అపోహలు నమ్మవద్దని మంత్రి సూచించారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని బస్టాండ్‌లో రెండు అదనపు ప్లాట్‌ఫారాల నిర్మాణానికి రూ.74 లక్షలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం బస్టాండ్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధిలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు త్వరలోనే సాకారం కానుందని, మంథని బస్టాండ్ ఆధునికీకరణతో పాటు పెద్దపల్లి బస్ డిపోను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రవాణా శాఖ మంత్రి, ఇతర మంత్రులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి ఆర్టీసీ విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ,రీజనల్ కరీంనగర్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్.యం.(ఎం) మల్లేశం, డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్డిఓ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో ఘననీయ ప్రగతి సాధించాం

జనసైన్యం సిటీ

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రెండేళ్లలో అద్భుతమైన ప్రగతి సాధించిందని మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగిందని రాబోయే రోజుల్లో ఇంకా మరింత ముందుకు సాగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే 183 పనులకు గాను కోట్లతో రోడ్లు డ్రైనేజీలు,స్ట్రీట్ లైట్లు,హైమాస్ లైట్లు, కూడళ్ల సుందరీకరణ తదితర పనులు చేపట్టామని సుడాకు గతంలో గజం జాగ కూడా లేదని 800 గజాలలో 5 కోట్లతో కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నామని 20 సంవత్సరాల క్రితం కట్టి వదిలేసిన ఐడిఎస్ఎంటి మురికి కూపమై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని దాన్ని కోటిన్నరతో అభివృద్ధి చేసి ఇప్పుడు త్వరలో అందుబాటులోకి తీసుకరాబోతున్నామని టవర్ ఏరియాకు వచ్చే వారికి 100 కార్లు



సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

300 బైకులు పార్కింగ్ చేసుకోవడానికి అందుబాటులోకి వస్తుందని 40 షెట్టర్లు ఆధునీకరించామని వాటిని అద్దెకిస్తామని ఐడిఎస్ఎంటి వెనుక కోటి ఇరవై లక్షలతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు టెండర్లు పిలిచామని త్వరలో శంకుస్థాపన చేస్తామని రాజీవ్ చౌక్ ను సుందరీకరించి 9 ఫీట్ల రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ముఖ్య అతిథులచే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉంటాయని నరేందర్ రెడ్డి అన్నారు. జూన్ 1 నుండి జూన్ 15 వరకు సుడా ప్రగతి పై పక్షోత్సవాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ప్రతి రోజు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉంటాయని ఏడున్నర కోట్ల నూతన పనులకు టెండర్లు పిలిచామని అవి కూడా త్వరలో శంఖుస్థాపన చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ పక్షోత్సవాలలో అందరినీ భాగస్వాములను చేస్తామని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, చాడగొండ బుచ్చిరెడ్డి,టేల భూమయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,గుడిపాటి రమణారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి,జువ్వాడి అమరేందర్ రావు,కుర్ర పోచయ్య,దండి రవీందర్,జీడి రమేష్, మాసుంఖాన్,బషీర్, ఖలీల్, హనీఫ్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుర ప్రముఖులకు జిల్లా ఆవోప సన్మానం.



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప ) అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, ఐత ఈశ్వర్ ప్రసాద్ ల ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో ఉన్న పుర ప్రముఖులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రైవేటు హోటల్ లో జిల్లా ఆవోప సమావేశంలో నిర్వహించారు. ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ అయిన కన్న కృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ చిట్టిమల శ్రీనివాస్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండూరు శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఉపాధ్యక్షులు గంజి స్వరాజ్ బాబు, తొడుపునురి దశరథం, డిసిసి లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్, కొండూరి శ్రీనివాస్, టి దశరథం, కొత్త ప్రకాశ్ మాట్లాడుతూ నేటి సమాజం లో వైశ్యులందరూ అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని , రాజకీయాలకు అతీతంగా వైశ్యుల కోసం అందరూ సహకరించాలని, దాన ధర్మం లోనే కాకుండా రాజకీయాల్లో కూడా మన సత్తా చాటాలని కోరారు . అనంతరం జమ్మికుంట ఆవోప లతో పాటు పబ్బ అరుణ సన్మాన గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కట్కూరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు నలుమచు సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలి



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ అలైడ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం కోతిరాంపూర్ ముకుంద లాల్ మిశ్రా భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ సమావేశం సహాయ కార్యదర్శి నోముల జగన్ అధ్యక్షతన జరిగింది ,ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా లో వాల్మార్ట్ ,డీమార్ట్ షాపింగ్ మాల్స్ ,బ్యాంకులు, ఏటీఎం, లు షోరూంలు, హాస్పిటల్స్ వద్ద పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ స్వీపర్, వార్డ్ బాయ్, అపార్ట్మెంట్లో వాచ్మెన్ కు 10,000 నుండి 12,000 ఇస్తూ 12 గంటలు 14 గంటలు పని చేయించుకుంటూ యజమానులు మరియు ఏజెన్సీలు వారి యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ,ఈ యొక్క సమావేశంలో పలు తీర్మానాలు కూడా ప్రకటించారు ,కరీంనగర్ జిల్లా లో ఉన్నటువంటి ఫంక్షన్ హాల్ లో టెంపర్వరిగా సెక్యూరిటీ గార్డ్స్ కి రోజుకు 8 గంటల పనికి 800/ రూపాయలు ఇవ్వాలని యొక్క సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. అకారణంగా తొలగించిన స్థానములో ఇతర ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ పని చేయవద్దు అని తెలిపారు ,అట్లాగే లైసెన్సు లేకుండా ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు నిర్వహిస్తున్నారని వారిపై లేబర్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, సెక్యూరిటీ కార్మికులందరికీ యూనిఫామ్ భద్రతకు సంబంధించిన టోపీ, టార్చ్ లైట్ ఉచితంగా ఇవ్వాలని కోరారు,ఈ కార్యక్రమములో ఎరుమద్ల పరుశురాం, సుంకరపల్లి ప్రవీణ్ ,కోదాటి కనకయ్య, గౌరు శంకర్, ఎలబోతారం చరణ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమాలు



**జనసైన్యం సిటి**
రోడ్డు ప్రమాదాల నియంత్రణ గురించి ప్రజా సంక్షేమ వేదిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పరకాల మీూా రేవూరి ప్రకాష్ రెడ్డి పోస్టర్స్ విడుదల చేశారు .ఈ సందర్భంగా మీూా రేవూరి మాట్లాడుతూ ప్రతి రోజు ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ సీటు బెల్టు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రేవూరి అన్నారు .అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అన్నారు ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ప్రయాణించాలని మీూా ప్రజలకు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మరియు నాయకులు శనిగరపు శ్రీనివాస్ సి హెచ్ కృష్ణ ఎస్ సందీప్ సంగు రాజు మడికొండ ఛత్రపతి ఏకు అజయ్ బోట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా సిపిఐ పోరాటాలు



**జనసైన్యం సిటి**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ పోరాట కేంద్ర సిపిఐ కార్యకర్తల సమావేశం 18 వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజల కండగా సిపిఐ పోరాటం చేస్తుందన్నారు భూపోరాటాలు నిర్వహించి ఈ ప్రాంతంలో వేలాది మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భూములు పంచిన చరిత్ర సిపిఐ ఇదే అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతూ ఈ ప్రాంతంలో భూ పోరాటాలు నిర్వహిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు పంచామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదలకు 5లక్షలు అందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ప్రజలను మోసం చేశారన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలన్నారు పేదలు వేసుకొని నివసిస్తున్న గుడిసెలకు ఇంటి నెంబర్లు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు గతంలో 58 జీవో కింద కొంతమందికే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు.
ఈ సమావేశంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి తండ సందీప్ ఎండి ఫాతిమా ఆబోతు అశోక్ కేదాసు రమేష్ పాల్గొన్నారు.

## భారత సైనిక దళంలోకి ఎంపికైన ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థి



**జనసైన్యం సిటి**
స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయంప్రతిపతి కరీంనగర్ లో బిఏ థర్డ్ ఇయర్ చదువుతున్న యాం నూరి కుశాల్ భారత సైనిక దళంలోకి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ తెలిపారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం చెందిన అరకుండ్ల గ్రామానికి చెందిన పుష్ప, సారయ్యల చిన్న కుమారుడు తండ్రిని ఆదర్శంగా తీసుకొని, దేశసేవయే పరమావధిగా దేశ అభివృద్ధి, రక్షణ లో నేను సైతం అంటూ ఆర్మీ లోకి చేరాలని తండ్రి ఇచ్చిన ప్రోత్సాహంతో ఆర్మీలో చేరానని ప్రిన్సిపల్ గారికి తెలియజేశారు. ఈ ఆర్మీ ఎంపిక 2025 నవంబర్ 19న హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో భౌతిక పరీక్షలు మరియు వైద్య పరీక్షలలో నెగ్గి ఈనాడు ఆర్మీ లోకి సెలెక్ట్ అయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుశాల్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పడాల తిరుపతి కాంటినెంట్ లీడర్ గారిచే 2024లో హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల లో జాతీయ సాహస శిబిరంలో పాల్గొనడం వల్ల భారత ఆర్మీలో చేరి దేశ రక్షణలో పాల్గొనాలని ఆకాంక్ష మరింత పెరిగిందని పేర్కొన్నారు. కుషాలను కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ నితిన్ పాఠక్, శ్రీ తాళ్లపల్లి రాజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపల్లి అర్జున్, డాక్టర్ గుర్రం రాజేందర్, శ్రీమతి బి ఎలిజబెత్ రాణి, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో మంత్రి సీతక్కని కలిసిన వెల్జీపురం గ్రామ సర్పంచ్



**జనసైన్యం సిటి**
మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వెల్జీపురం గ్రామ సర్పంచ్ శ్రీ నాయిని నవీన్ కుమార్ శనివారం రాత్రి సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్కని కలిశారు.తంగళ్ళపల్లి నుండి వెల్జీపురం రహీంఖాన్ పేట వరకు పి ఎం జి ఎస్ వై కింద మంజూరై ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తారు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు, సర్పంచ్ నవీన్ కుమార్మంత్రి కి వివరించారు.తక్షణమే స్పందించిన మంత్రి సీతక్క సంబంధిత పెండింగ్ ఫైల్ గురించి జుచీజ జోగి రెడ్డి రితో మాట్లాడి తక్షణమే పనులు మొదలయ్యేటట్టు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, వార్డ్ మెంబర్ బొజ్జ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు స్వామి రెడ్డి సోమిరెడ్డి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీకీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక








**జనసైన్యం సిటి**

బాసర ట్రిబుల్ ఐటీ ప్రకటించినటువంటి ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని విద్యార్థులు సీట్లు సాధించారని అదివారం ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. మండలంలోని గోదురు ఉన్నత పాఠశాల నుండి గిన్నె ప్రణీత, బోడ హర్షిని, ఆర్మూరు హరిణి,ఇబ్రహింపట్నం మోడల్ స్కూల్ నుండి గడ్డ మీది వైష్ణవి, కోజన్ కొత్తూరు ఎంపీహెచ్ఎస్ నుండి సునీల్, వేములకుర్తి హై స్కూల్ నుండి అప్పని శ్రీరామ్ మొత్తం ఆరుగురు సీట్లు సాధించినట్లు ఎంఇఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు బాసర ట్రిబుల్ ఐటీ లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని,తల్లిదండ్రులకు ఎంఇఓ సుచనలు చేశారు. ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులను ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్మీ అగ్నివీర్ లో సత్త చాటిన ఇబ్రహీంపట్నం యువకుడు



**జనసైన్యం సిటి**

భారత సైన్యం నిర్వహించిన అగ్నివీర్ ర్యాలీలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జిలకరి శ్రీశాంత్ ఎన్నికయ్యారు.ఇంటర్ పూర్తి చేసిన శ్రీశాంత్ భారత సైన్యంలో చేరడానికి జులైలో నిర్వహించిన అగ్నివీర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎగ్జామ్, ఈవెంట్స్, మెడికల్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచడంతో భారత సైన్యం శనివారం రాత్రి విడుదల చేసిన మెరిట్ లిస్టులో స్థానం సంపాదించారు. శ్రీశాంత ను అదివారం పలువురు గ్రామస్తులు కుంటుబ సభ్యులు సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆచార్య కలువకుంట రామకృష్ణ కు అఖిల భారత బ్రాహ్మణ ఐక్య వేదిక నెల్లూరు వారి అవార్డు ప్రదానం



**జనసైన్యం సిటి**

ప్రముఖ సాహితీ వేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కలువకుంట రామ కృష్ణ కు ఆదివారం నెల్లూరు లో జరిగిన అఖిల భారత బ్రాహ్మణ ఐక్య వేదిక, బ్రాహ్మణ ఘోష సభలో 'ఆచార్య కళా ప్రపూర్ణ' పురస్కారాన్నిఅవధానం సాయి కుమార్ , తదితరులు ప్రదానం చేశారు. అఖిల భారత బ్రాహ్మణ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడుతూ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక , విద్యా రంగాలలో చేసిన విశేష కృషి కి గౌరవ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా ఆయన ఉన్నత విద్యా రంగంలో బోధన, పరిశోధన, సామాజిక రంగంలో జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం హర్షదాయకం అన్నారు. రామకృష్ణ రచనలు ఇంగ్లీష్, హిందీ భాషల్లో అనువాదం కావడం , నేపాల్ నుండి మాతృ భాషా రత్న అవార్డు స్వీకరించడం ప్రశంసనీయం అని, ఈ సందర్భంగా బ్రాహ్మణ ఐక్య వేదిక వీరు చేస్తున్న స్ఫూర్తిదాయక సేవలకు గుర్తింపు గా ఈ అవార్డు ను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి,కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నితిన్ పాఠక్, టి రాజయ్య,కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి వృక్ష శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ , కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం సత్య ప్రకాష్ ,గణిత శాస్త్ర విభాగాధిపతి మధురాజేశ్ , తెలుగు విభాగ అధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, హిందీ విభాగ అధిపతి డాక్టర్ కొమురారెడ్డి, కరుణాకర్,శంకరయ్య.సతీష్ కుమార్, రాధాకృష్ణ, శ్రీమతి శ్యామల చంద్ర , సోమ నర్సయ్య,రాపర్తి శ్రీనివాస్, అన్ని విభాగాల అధ్యాపకులు ఎస్ ఆర్ ఆర్ కళాశాల బోధనేతర సిబ్బంది కలువకుంట రామకృష్ణ గారిని అభినందనలు తెలిపారు.

# పిల్లల జీవితాల్లో కీలక పాత్ర అమ్మనాన్నలదే !

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## (01 జూన్ "గ్లోబల్ పేరెంట్స్ డే" సందర్భంగా)



మాతృదేవోభవ, పితృదేవోభవ అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు. నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతానవృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది అమ్మ. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం వరకు నాన్న పాత్ర, తండ్రి త్యాగం అనన్యసామాన్యం. అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రులు అయ్యే వరకు అమ్మనాన్నల ప్రజలు మనకు తెలియవు.

### గ్లోబల్ పేరెంట్స్ డే :

నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏదో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 01 జూన్ రోజున "గ్లోబల్ పేరెంట్స్ డే లేదా ప్రపంచ తల్లితండ్రుల దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే ప్రేమ, పెంపకంలో చూపే శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే తపనలకు ప్రత్యామ్నాయమే లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చే ప్రయత్నాలు చేయాలి.

### పేగు బంధం పరమ పవిత్రం:

తల్లి పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలు తల్లితండ్రులు, పిల్లలకు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు తోరణం, గడపకు పసుపు పారాణి అమ్మ అవుతుంది. 2026 ప్రపంచ తల్లితండ్రుల దినం ఇతివృత్తంగా "తల్లితండ్రుల శ్రేయస్సు కోసం చేయి చేయి కలిపి" అనే అంశాన్ని తీసుకొని ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరుగుతుంది తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దత్తు, పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణాధికారుగా నిలవడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు.

పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, ప్రేమ - ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదని పిల్లలు చక్కగా చూసుకోవడం, వారి త్యాగాలకు తిరిగి పిల్లలు రుణం తీర్చుకోవడం కనీస బాధ్యత అని తెలుసుకొని మసలు కోవాలి.

## టీ ఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం



**జనసైన్యం సిటి**

తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు. టీ ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీ ఎన్జీవోల అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో సూపరింటెండెంట్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన చింతలపల్లి రాజు రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగ జీవిత అనుభవాలను సమాజానికి ఉపయోగపడే విధంగా పుస్తక రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం చింతలపల్లి రాజు రెడ్డి, ఇరిగేషన్ శాఖకు చెందిన ఒంటెల వెంకటరెడ్డి, రవీందర్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అయినప్పటికీ వారు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏల అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లి ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఇటీవల కొందరు ఉద్యోగులు ప్రలోభాలకు లోనై అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కొద్దిమంది చేస్తున్న తప్పిదాల వల్ల యావత్ ఉద్యోగ వ్యవస్థకు చెడ్డపేరు వస్తోందని, ఉద్యోగులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వానికి, ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అవినీతి చర్యలకు దూరంగా ఉండి కుటుంబాల గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవోల జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్ సురేష్, మామిడి రమేష్, పోల్ కిషన్, గోవిందపతి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, నాగభూషణం, సందీప్, అస్గర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆది దేవతలు



నేను తీసుకున్న బ్యాంకు లోన్
మిత్రుడి వద్ద తీసుకున్న రుణం
బంధువును అడిగిన నగదు
ఇలాంటి అప్పులన్నీ తీర్చవచ్చు కాని...
జన్మనిచ్చిన తల్లి పాల రుణం
నాన్న కక్కిన చెమట ధారల రుణం
ఎన్నటికీ తీర్చలేమేమో కదా..!
నీ చర్మంతో చెప్పులు కుట్టించి..
అమ్మనాన్న పాదాలకు తొడిగినా..
తల్లిదండ్రుల రుణం ఎన్నటికీ తీరదు
వారి రుణభారం లెక్కించడానికి..
గణిత అంకెలు అక్కరకురానే రావు !
అమ్మ లెక్కల్లో ఎప్పుడూ తప్పే..
నేను ఒక రొట్టె అడిగితే..
అమ్మ రెండు మూడు పెడుతుంది
అమ్మ తన ఆకలిని మరిచి..
ఎప్పుడడిగినా ఆకలిగా లేదంటూనే...
నా ఆకలిని అర్థం చేసుకొని..
కొసిరి కొసిరి వడ్డిస్తూ తినిపిస్తూ...
తన ఆకలిని తీర్చుకుంటుంది !
అమ్మ తన ప్రతి రక్త బిందువును..
రొమ్ముపాల అమృతంగా మార్చింది
నాన్న తన ప్రతి చెమట చుక్కను..
నా భవిష్యత్తుకు పెట్టుబడిగా పెట్టాడు
బిడ్డల్ని ఉన్నత శిఖరంపై నిలపడానికి..
అమ్మనాన్నలు పునాది రాళ్లు అయ్యారు
బేషరతు నిస్వార్థ ప్రేమానుబంధాల..
యాంత్రిక వలయంలో చిక్కి శల్యమై..
నిశ్శబ్దంగా నిష్క్రమిస్తారు అయ్యవ్వలు !
నాన్న ఎప్పుడూ నిజాలు చెప్పడు..
నవ్వుల వెనుక బాధల్ని దాస్తాడు
అప్పులోళ్ల వెంటాడుతున్నా..
తల తాకట్టు పెట్టైనా క్షణాల్లో..
అడిగిందే తడవుగా డబ్బులిస్తాడు
నాన్న మనసు బండరాయి..
ఎప్పుడూ కన్నీరు పెట్టగా చూడలేదు.
నాన్న మహా పిసినారిగొట్టు..
ఎప్పుడూ కొత్త బట్టలు వేసుకోడు..
తన గూర్చి పూర్తిగా మరిచిపోయి..
బిడ్డల భవిష్యత్తును శ్వాసిస్తాడు !

మధుపాళీ

# అందరికీ అమృతాహారం పాలు, పాల ఉత్పత్తులు మాత్రమే

## (01 జూన్ "ప్రపంచ క్షీర (మిల్క్) దినోత్సవం" సందర్భంగా)

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి




నేడు పాలు లేదా పాల ఉత్పత్తులు వినియోగించని కుటుంబాలు లేవు. భారత్‌లో పాల వాడకం ఓ వారసత్వ సంపదగా, ఆరోగ్య ప్రదాయినిగా, కుటుంబ సభ్యుల అమృతాహారంగా నేటికీ ప్రముఖ స్థానాన్ని పొందింది. పాలను నేరుగా తాగడం, టీ రూపంలో వాడడం, పెరుగు/మజ్జిగ అన్నంలో భాగం కావడం, పాల నుంచి తయారు చేసిన తీపి పదార్థాలను తినడం, పాలతో తయారైన శీతల పానీయాలు వాడడం, నెయ్యి లేదా వెన్న వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక శాస్త్రం, సుస్థిరాభివృద్ధి, సామాజిక ప్రభావం, డిజిటల్ విప్లవం, ఇన్నొవేషన్, ప్రజారోగ్య విభాగాల ప్రత్యక్ష ప్రభావం పాల ఉత్పత్తుల రంగాలపై పడుతున్నాయి. పాల ఉత్పత్తులు పెరగడంతో భారత్‌లో శ్వేత విప్లవం ఊపందుకుంది. నేడు శ్వేత విప్లవంతో పాటు హరిత, పరిశుభ్రత, భవిష్యత్తుకు అనుకూల అండుగులు పడుతున్నాయి.

**పాల ఉత్పత్తిలో అగ్ర భాగాన భారతం:**

1992లో ప్రపంచ పాల ఉత్పత్తి 524 మిలియన్ టన్నులు ఉండగా, 2024లో 979 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కేవలం భారత్‌లోనే 2026లో పాల ఉత్పత్తి 250 మిలియన్ మెట్రిక్ టన్నులుగా నమోదు అవుతూ ప్రపంచంలోనే అత్యధికంగా 25 శాతానికి పైగా పాల ఉత్పత్తి చేసే దేశంగా నిలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో భారత్‌లో పాల తలసరి ఉత్పత్తి 48 శాతం పెరగడం గమనించారు. పాలను ఉత్పత్తి చేయడం, డైరీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేద పిల్లలకు పాలను అందుబాటులోకి తీసుకురావడం నిరంతరం జరగాలి. భారతీయుల భోజనంలో పాల పదార్థాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. 2026 వివరాల ప్రకారం భారత్‌లో 250మిలియన్ మెట్రిక్ టన్నులు, యూరోపియన్ యూనియన్‌లో 149.63 మిలియన్ మెట్రిక్ టన్నులు, యూఎస్‌లో 102.66 మిలియన్ మెట్రిక్ టన్నులు, చైనాలో 43.95 మిలియన్ మెట్రిక్ టన్నులు, రష్యాలో 32.50 మిలియన్ మెట్రిక్ టన్నులు, బ్రెజిల్‌లో 27.99 మిలియన్ మెట్రిక్ టన్నులు, న్యూజిలాండ్‌లో 61. 32 మిలియన్ మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతున్నాయి.

**అమృతాహారంగా పాలు :**

క్షీర గ్రంధులు కలిగిన క్షీరదాలు లేదా మమ్మేల్స్ నుంచి పాలు విడుదల అవుతాయి. అత్యధిక పోషకాలు కలిగిన గాఢ తెల్లని ద్రావణాన్ని పాలు అని పిలుస్తాం. నేడు క్షీర ఉత్పత్తుల ఉద్యమం కొనసాగుతున్న భారత్ సగర్వంగా 01 జూన్ రోజున "ప్రపంచ పాల లేదా క్షీర దినోత్సవం (వరల్డ్ మిల్క్ డే)" పాటిస్తున్నది. పాల ఉత్పత్తి పెరగడంతో పోషకాహార అవగాహన కలిగిన వినియోగదారులు, ఆవిష్కరణలతో కూడిన కంపెనీలు, అమిత అంకితభావం కలిగిన సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. పాలలో కాల్షియం (29%), విటమిన్ డి(25%), పొటాషియం, ప్రోటీన్లు(17%), మెగ్నీషియం, సెలీనియం, ఫాస్ఫరస్(23%), విటమిన్ బి-12(15%), రైబోఫ్లావిన్(23%) లాంటి పలు ప్రధాన పోషకాలు ఉంటాయి.

**ప్రపంచ పాల దినోత్సవం-2026 ఇతివృత్తం:**

పాల ఉత్పత్తులతో గ్రామీణ రైతు కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయం పెంచుకోవడానికి అధిక కృషి జరుగుతోంది. పాల ఉత్పత్తులను తయారు చేసే డైరీ పరిశ్రమలు భారత్‌లో అధికంగా ఉన్నాయి. ఐరాసలోని "ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్" చొరవతో "ప్రపంచ పాల దినోత్సవం" కొనసాగుతున్నది. 2026 ప్రపంచ పాల దినం ఇతివృత్తంగా "డైరీ ఉత్పత్తుల్లో మహిళల శక్తి" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పాల చేసే మేలును తలుచుకుందాం, పాలను మన భోజనంలో భాగం చేసుకుందాం.

ప్రపంచ పాల దినోత్సవం వేదికగా పాల ప్రాధాన్యాన్ని వివరించడం, పాల వినియోగాన్ని పెంచడం, సంపూర్ణ ఆరోగ్య సిద్ధికి పాలను అమృతాహారంగా ప్రతి రోజు అన్ని వయస్సుల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు విధిగా వాడడం లాంటి లక్ష్యాలను అధిగమించడానికి కృషి జరుగుతుంది. నేడు మన సమాజంలో పేద వర్గాలను పాల వినియోగం వైపు మరల్చగలిగితే రేపటి ప్రజారోగ్యం పక్కా అవుతుంది, నేటి పిల్లలు రేపటి ఆరోగ్య పౌరులు అవుతారు.

# హెల్త్ కార్డుల కోసం జీతంలో కోత విధించడం సరికాదు

## టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ



**జనసైన్యం సిటి**

ఆరోగ్య కార్డులకు సంబంధించి అధికారికంగా ఎలాంటి కార్డులు జారీ కాకుండా నే ముందస్తుగానే ఆర్థిక శాఖ మే నెల జీతం లో కోతలు విధించడం సరికాదని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఇంతవరకు ఆర్థిక శాఖ విధివిధానాలను ప్రకటించకుండానే ఏ హాస్పిటల్స్ ఈ యొక్క స్కీం కింద వర్తిస్తాయో తెలుపకుండానే ఎలాంటి వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేస్తారో తెలుపకుండానే ముందస్తుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే కోతలు విధించారు సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు .ఆరోగ్యశాఖ సంబంధించిన వెబ్సైట్లో ఉద్యోగుల వివరాలు కూడా పూర్తిగా నమోదు కాలేదని ఈరోజు వరకు నమోదు చేయడానికి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని ఇంతవరకు పూర్తిగా నమోదు కాకుండానే ఏ విధంగా కోత విధిస్తారని వారు ప్రశ్నించారు, నిన్నటి వరకు కూడా వెబ్సైట్లో చాలా మార్పులు చేర్పులు చేస్తున్నారని ఇంకా పూర్తిస్థాయిలో మార్పులు కూడా చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలియజేస్తున్న తరుణంలో చడి చప్పుడు లేకుండా జీతంలో కోత విధించడం అన్యాయమని వారు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ద్వారా అభిప్రాయాలను సేకరించి ఆరోగ్య కార్డుల జారీలో మార్గదర్శకాలు తయారు చేసి విడుదల చేయాలని కోరారు . ప్రత్యేకంగా ఎవరైతే ఈ పథకంలో చేరడానికి ఆసక్తి చూపుతారో వారికే కోత విధించాలని ఇష్టం లేని వారికి కోత విధించకుండా నిబంధనలు తయారు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఆరోగ్య కార్డులు జారీకి సిద్ధమైంది కానీ అందరూ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు కొరకు కోత విధించడం అన్యాయమని ఉద్యోగుల దగ్గర ఆప్షన్ తీసుకొని మాత్రమే కోతలు విధించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఇప్పుడునెల జీతం లో ముందస్తుగానే కోత విధించారనీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విధించిన కోతను మళ్ళీ రేపు జీతంలో కలిపి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# గో టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**శంకరపట్నం జన సైన్యం**

'పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయండి .ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడపు నరసయ్య మాదిగ .ఎమ్మార్పీఎస్ కేశవపట్నం మండలం ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ అన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గామం లింగాపూర్ కాలనీ కేశవ పట్నం మండల అధికార ప్రతినిధి MRPS లికోడూరి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశంలో మండల ఇంఛార్జి దేవునూరి సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణలో భాగంగా గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 05 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం లింగాపూర్ లో గ్రామ నూతన కమిటీ వేయడం జరిగింది .గ్రామ అధ్యక్షులు :- క్యాదాసి అంజి మాదిగ ,ఉప అధ్యక్షులు :- కనకం హరీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి :- పసుల రాజు మాదిగ ,సహాయ కార్యదర్శి:- మామిడి ప్రజ్వల్ మాదిగ ,కోశాధికారి :- మొరే రంజిత్ మాదిగ ఏకగ్రీవంగ ఎన్నిక అయ్యారు .
ఈ కార్యక్రమంలో వీమీా మొరే పావని మాదిగ చల్లూరి సతీష్ సందెలరాజకుమార్ చల్లూరి నవీన్ శ్రీనివాస్ జెశ్వంత్ చరణ్ శేషు మాదిగ ఆడపడుచులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కవిత సమక్షంలో తెలంగాణ రక్షణ సేన లో చేరికలు.

**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా శాతవాహన యునివర్సిటీ జెఎసి అధ్యక్షుడు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు చెన్నమల్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోతు దివ్య, చింతకుంట మాజీ వార్డ్ సభ్యుడు గుర్రం సత్యం గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ లతోపాటు పలువురు విద్యార్థి యువజన, మహిళ నాయకురాళ్ళు హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు వారికి కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు శ్రీమతి కవిత మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తుందని ఉచిత విద్యుత్ తీసేసి మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని. రైతులకు నష్టం చేసే రైతు డిస్కం కు ఈఆర్సీ



ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ ఇవ్వొద్దని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ ఇస్తే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దాన్ని అడ్డుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో చేస్తున్న కుట్రలకు రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందని కవిత అన్నారు.
మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉచిత విధ్యా ఉచిత వైద్యం కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లాకావత్ రూప్ సింగ్, లింగంపల్లి నాగరాజు, మల్లారెడ్డి, బుడిగె పర్మారం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండ అశోక్, కొండపాక రాకేష్ రెడ్డి సబ్బు నాగరాజు నాగునురి రమేష్ చారి, పూజా తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త

బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



## రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు




## హెల్త్ కార్డు ఇవ్వకుండానే జీతం నుంచి ప్రీమియం కట్ చేస్తారా?

జనసైన్యం సిటి



ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండానే ప్రీమియం కటింగు మే నెలలో చేయడం అత్యంత పాషవిక చర్య అని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ ఫయాజ్ అలీ అన్నారు ప్రభుత్వం జీతం నుంచి మినహాయించిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులకు సంబంధించి మార్గదర్శకాలు, ఆసుపత్రుల అంగీకారం మరియు ఎన్ని వ్యాధులకు చికిత్స అందిస్తారో, ఎంత వరకు సీలింగ్ అనే విషయాలపై స్పష్టత లేకుండా ఉద్యోగుల జీతాల నుండి నుండే జీతంలో 1.5 శాతం మినహాయించి జీతాలు చెల్లించడం సమంజసం కాదని ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భార్య భర్తలు ఉద్యోగులు అయితే ఇద్దరిలో ఎవరు ఆరోగ్య కార్డులకు దరఖాస్తు చేసుకోవాలో అనే విషయం పై స్పష్టత లేకుండా జీతంలో 1.5 % మినహాయించడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు విడుదల చేస్తు, చికిత్సకు అంగీకారం తెలిపిన ఆసుపత్రుల వివరాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# చైనా-అమెరికా: పోటీ అనివార్యమా, సహజీవనం సాధ్యం కాదా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్





ప్రపంచాన్ని రెండు ధ్రువాలుగా విడదీస్తున్న చైనా-అమెరికా సంబంధాలు నేడు ఒక కీలక స్థితికి చేరుకున్నాయి. “డీకప్లింగ్” (విడదీయడం) నుంచి “డిరిస్కింగ్” (ప్రమాదాలను తగ్గించడం) వరకు ఈ జంట పదాలు అంతర్జాతీయ సంబంధాల నిఘంటువులో కొత్త అర్థాలను సృష్టిస్తున్నాయి. అయితే, ఈ రెండు దేశాల మధ్య నడుస్తున్న పోటీ రాబోయే దశాబ్దానికి ఒక కొత్త ప్రపంచ క్రమాన్ని రూపొందిస్తుందా? లేక అదే ప్రపంచాన్ని మరో కోల్డ్ వార్ లోకి నెడుతుందా? ఇదే ప్రశ్నకు సమాధానం వెతకడానికి ప్రయత్నించాలి.

ఒక వైపు, చైనా తన ఆర్థిక, సైనిక సామర్థ్యాలతో అమెరికా నాయకత్వాన్ని ప్రశ్నించే స్థాయికి ఎదిగింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ నుంచి, సౌత్ చైనా సీ లో నిర్మించిన సైనిక స్థావరాలు, సెమీకండక్టర్లలో స్వావలంబన వరకు... బీజింగ్ ఇకపై ఒక ప్రాంతీయ శక్తిగా కాక, ప్రపంచ వ్యాప్తంగా అమెరికాకు సమాంతర మార్గాన్ని నిర్మిస్తోంది. మరో వైపు, అమెరికా “స్ట్రాటజిక్ కాంపిటీషన్” అనే పదాన్ని ప్రయోగించి, టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ను అడ్డుకోవడం, టారిఫ్ లను పెంచడం, “చిప్-4” లాంటి కూటముల ద్వారా చైనాను ఏకాకిని (ఐసొలేట్ )చేయడానికి ప్రయత్నిస్తోంది.

కానీ, ఈ పోటీలో ఒక అసౌకర్యవంతమైన సత్యం దాగుంది. పరస్పర ఆధారపడటం. చైనా లేకుండా అమెరికా వినియోగదారుల దినచర్య స్తంభించిపోతుంది. అమెరికా లేకుండా చైనా సాంకేతిక, ఆర్థిక లక్ష్యాలు అసాధ్యం. ఉదాహరణకు, ఎపిల్, టెస్లా లాంటి అమెరికన్ కంపెనీలు చైనా ఉత్పత్తి గొలుసు మీద ఆధారపడి ఉండగా, చైనీస్ కంపెనీలు అమెరికన్ మార్కెట్లు, పెట్టుబడులు లేకుండా జీవించలేవు. ఇలాంటి స్థితిలో “పూర్తిగా రెండు దేశాలను విడదీయడం” అనేది ఆచరణాత్మకం కాదు.

అయితే, ప్రస్తుత సమస్యలు ఎక్కువగా పరస్పరం నమ్మకం లేకపోవడం వల్లే పెరిగాయి. అమెరికా దృష్టిలో, చైనా యొక్క “రెండు వందల సంవత్సరాల లక్ష్యం” (ఆధునిక సోషలిస్టు సమృద్ధి) అనేది ఒక సైద్ధాంతిక సవాలుగా మారింది. చైనా దృష్టిలో, అమెరికా యొక్క “ఇండో-పసిఫిక్ స్ట్రాటజీ” అనేది నేరుగా తన చుట్టూ ఉన్న ప్రాంతాన్ని సైనిక ప్రాంతంగా మార్చే ప్రయత్నం. ప్రత్యేకించి తైవాన్ విషయంలో పరిస్థితి మరింత సున్నితంగా మారింది. అమెరికా తరచూ తైవాన్ కు ఆయుధాలను విక్రయించడం, చైనా యొక్క “ఒక చైనా” సూత్రాన్ని చిన్నచూపు చేసినట్లు బీజింగ్ భావిస్తోంది. మరోవైపు, చైనా తైవాన్ జలసంధి చుట్టూ సైనిక కవాతులు నిర్వహించడం వాషింగ్టన్ లో ఆందోళన పెంచుతోంది.

ఈ దశలో నిజమైన ప్రశ్న ఏమిటంటే... ఈ ఇరుదేశాల పోటీలో సహజీవనం సాధ్యమేనా? నిపుణులు మూడు సాధ్యావకాశాలను చూపిస్తున్నారు. మొదటిది - నిరంతర పోటీ, కానీ సహకారం కోసం “గ్రీన్ లేన్లు” నిర్మించుకోవడం (వాతావరణం, ఆరోగ్యం, అంతరిక్షంలో భద్రత). రెండవది - పూర్తి ప్రత్యర్థిత్వం, ఇది ప్రపంచాన్ని రెండు విడివిడి సాంకేతిక, ఆర్థిక బ్లాక్లుగా విడదీస్తుంది. మూడవది - అనుకోని సంఘటన (ఉదా. తైవాన్ జలసంధిలో ఏదైనా తాకిడి) దారుణమైన ఫలితాలకు దారి తీయడం.



అయితే , చైనా-అమెరికా సంబంధాలు నేడు “స్పియర్స్ అండ్ షీల్డ్” ఆటలా మారాయి. ఇరు పక్షాలు ఒకరి మీద ఒకరు ఆయుధాలు ప్రయోగించుకుంటూనే, తమ రక్షణ కవచాలను బలోపేతం చేసుకుంటున్నాయి. విమర్శనాత్మకంగా చూస్తే, ప్రస్తుతం నష్టపోతున్నది ప్రపంచ ప్రజాస్వామ్యాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు మాత్రమే. ఎందుకంటే ఈ రెండు దిగ్గజాల మధ్య పోటీలో తమ వాణిజ్య మార్గాలు, ప్రాంతీయ స్థిరత్వం తారుమారవుతాయి. భారత్ వంటి దేశాలు ఈ పోటీలో “స్ట్రాటజిక్ ఆటోనమీ” అనే మార్గాన్ని ఎన్నుకోవడంలోనే వివేకం ఉంది. చివరికి, చైనా-అమెరికా ఒకరినొకరు పూర్తిగా ఓడించలేవు. అవి ఒకే వ్యవస్థలో ఉన్న రెండు ప్రత్యర్థులు. ఆ పోటీని విధ్వంసకరంగా కాక, నియంత్రణతో, సంయమనంతో నిర్వహించుకోవడం ఈ రెండు దేశాలతో పాటు ప్రపంచ దేశాలకు కూడా మంచిది. అందుకే, చివరిగా... యుద్ధం కాదు, శాంతియుత పోటీని నిలబెట్టుకోవడం అత్యంత అవసరం. ఈ రెండు దేశాల అభివృద్ధికి, ప్రపంచ శాంతికి కూడా ఉత్తమ మార్గం.

## శిశు మందిర్‌లో ఘనంగా జ్యేష్ఠ పౌర్ణమి యజ్ఞం



**జనసైన్యం సిటి**
స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా సరస్వతీ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ యజ్ఞంలో సింగం విజయ – గణేష్, మోర శ్వేత – రణధీర్, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మరియు పులల శ్యామ్ పాల్గొన్నారు. నందగిరి రామకృష్ణ గారు యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ జ్యేష్ఠ పౌర్ణమి యొక్క విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతిలో పౌర్ణమి తిథికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, ముఖ్యంగా అధిక జ్యేష్ఠ మాస పౌర్ణమి రోజున యజ్ఞాలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు కలుగుతుందని తెలిపారు. యజ్ఞం ద్వారా వాతావరణ శుద్ధి, సత్సంకల్పాల వికాసం, కుటుంబ మరియు సమాజ శ్రేయస్సు సిద్ధిస్తాయని, ప్రకృతి సమతుల్యతకు కూడా యజ్ఞాలు దోహదపడతాయని పేర్కొన్నారు. భారతీయ ఋషులు అందించిన యజ్ఞ సంస్కృతిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీనదయాళ్ రావు, శ్రీమతి అప్పిడి వకుళదేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభానికి ప్రభుత్వ అనుమతులు.

**దూస రఘుపతి ఎం.ఈ.వో.**




**జనసైన్యం సిటి**
2026–27 విద్యా సంవత్సరానికి గాను సిరిసిల్ల మండలంలో ప్రీ ప్రైమరీ (ఎల్కేజీ,యూకేజీ)తరగతులను నిర్వహించుటకు సిరిసిల్ల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1.నెహ్రూ నగర్,2.గోపాల్ నగర్,3.బి.వై నగర్, 4.వెంకంపేట, 5.పద్మనగర్ మరియు 6.అంబేద్కర్ నగర్ లకు ప్రభుత్వం అనుమతులను మంజూరు చేయడం జరిగిందని మండల విద్యాధికారి శ్రీ దూస రఘుపతి తెలియజేయడం జరిగింది. ఈ ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కొరకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన కొరకు ఒక ఇన్స్ట్రక్టర్ ను మరియు ఆయా ను ప్రభుత్వం నుండి నియమించడం జరుగుతుందని, అలాగే ప్రీ-ప్రైమరీ (ఎల్కేజీ,యూకేజీ)తరగతుల నిర్వహణ కొరకు లక్ష రూపాయల గ్రాంట్ తో వర్క్ బుక్కులు,యూనిఫామ్స్, ఆట వస్తువులు, కార్పెట్లు,ఫర్నిచర్,రీడింగ్ చైర్స్, తరగతి గది గోడలపై ఆకర్షణీమైనా బొమ్మల చిత్రీకరణ కొరకు కేటాయించబడుతుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులందరికీ అల్పాహారము, మధ్యాహ్న భోజనం అందించబడుతుందని, కావున తల్లిదండ్రులు 3 నుండి 5 సంవత్సరాల వయసుగల తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి, ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల మండల విద్యాధికారి శ్రీ దూస రఘుపతి ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు.

## రేణికుంటలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఎక్స్-రే స్క్రీనింగ్ శిబిరం



**జనసైన్యం సిటి**
రేణికుంట గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఛాతీ ఎక్స్-రే స్క్రీనింగ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. శిబిరంలో సుమారు 70 మంది గ్రామస్తులకు ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం పట్ల సర్పంచ్ ఎలుక ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు వైద్యురాలు డాక్టర్ జవేరియా ఇమ్రోజ్, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు,ఎలుక విజయలక్ష్మి, శ్వేత, కర్ర అరుణ పద్మ,టీబీ సూపర్వైజర్ సదయ్య, టీబీ ముక్త్ భారత్ అభియాన్ బృందము గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు అనే ఆసుపత్రిలో అందరూ పేషెంట్లే - డాక్టర్ ఎవరు?



**కత్తి జయలక్ష్మి**

**ఒకప్పుడు మన ఇళ్ళు ఎలా ఉండేవి?**

పొద్దున నాన్న సైకిల్ తొక్కుకుంటూ పనికి వెళ్తే, గుమ్మం దగ్గర నుంచుని అమ్మ జాగ్రత్త అని చెప్పేది. స్కూల్ నుండి రాగానే అమ్మ చేతి ముద్ద, సాయంత్రం నాన్నతో కబుర్లు, రాత్రికి అందరూ కలిసి భోజనం. ఇల్లు అంటే ఒక దేవాలయం. తల్లిదండ్రులు అంటే ప్రత్యక్ష దైవం. పిల్లలకి తప్పు చేస్తే భయం, బాధొస్తే ధైర్యం. ఇల్లు మనిషిని మనిషిగా తయారుచేసే ఫ్యాక్టరీ.

**మరి ఈరోజు మన ఇళ్ళు ఎలా ఉన్నాయి?**

ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఒకటే పరుగు. అమ్మా నాన్నా ఇద్దరూ ఉద్యోగాలు. ఇద్దరి చేతిలో ఫోన్. ఇంటికొచ్చాక అమ్మ వంటింట్లో YouTube రెసిపీ, నాన్న హాల్లో News Channel లేదా సీరియల్, పిల్లలు బెడ్‌రూంలో PUBG లేదా Instagram Reels. ఒకే ఇంటి పైకప్పు కింద నాలుగు వేర్వేరు ప్రపంచాలు. మాటలు లేవు, పలకరింపులు లేవు, ప్రేమ లేదు. ఉన్నదల్లా ఔఅఖీఅ సిగ్నల్, EMI టెన్షన్, ఆఫీస్ ప్రెజర్. ఇల్లు ఇప్పుడు కేవలం అద్దె లేకుండా ఉండే ఒక లాడ్జింగ్ రూమ్ అయిపోయింది.

దీని ఫలితమే ఈరోజు మనం పేపర్లో చూస్తున్న వార్తలు. కన్న పిల్లల్ని చంపేస్తున్న తల్లులు. కుటుంబాన్ని వదిలేసి వెళ్లిపోతున్న తండ్రులు. ప్రేమ పేరుతో మోసపోయి ఉరి వేసుకుంటున్న ఆడపిల్లలు. గర్ల్‌ఫ్రెండ్ మోసం చేసిందని రైలు కింద పడుతున్న అబ్బాయిలు. డాక్టర్ చదివినా, లాయర్ అయినా, నెలకు లక్ష సంపాదిస్తున్నా మనశ్శాంతి లేక ఆత్మహత్య చేసుకుంటున్నారు. చివరికి 5వ తరగతి పిల్లాడు కూడా "సూసైడ్" అనే మాట మాట్లాడుతున్నాడు.

**ఇంతకీ తప్పు ఎవరిది? పిల్లలదా? తల్లిదండ్రులదా?**

తప్పు ఒక్కరిది కాదు. ఇంటిని ఇల్లుగా మార్చుకోలేకపోయిన మన అందరిదీ. పేరెంట్స్ డే వచ్చిందని పిల్లలకి మాత్రమే బుద్ధి చెప్పడం కాదు. పిల్లలు చెడిపోతున్నారని తల్లిదండ్రులను మాత్రమే తిట్టడం కాదు. ఈరోజు సమస్య రెండు వైపులా ఉంది. పరిష్కారం కూడా ఇద్దరి దగ్గరే ఉంది.

అందుకే ఈ అంతర్జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున, కథలు చెప్పను. సూటిగా, గుండెల్ని పిండేసే నిజాలు మాట్లాడుతున్నాను. ఇది అమ్మానాన్నలకి, పిల్లలకి ఇద్దరికీ చెంపదెబ్బ లాంటి మెసేజ్.

**1. తల్లిదండ్రులు పాడైతే పిల్లలు ఏం నేర్చుకుంటారు?**

మీరు ఫోన్‌లో రీల్స్ చూస్తూ, పిల్లాడిని "ఫోన్ పక్కన పెట్టు" అంటే వింటాడా?
మీరు భార్యాభర్తలు తిట్టుకుంటూ, అక్రమ సంబంధాలు పెట్టుకుంటూ, పిల్లాడితో "నువ్వు మంచిగా ఉండాలి" అంటే వాడు నమ్ముతాడా?
మీరే విరిగిన అద్దం అయితే, మీ పిల్లలకి సరిగ్గా కనిపించే ప్రతిబింబం ఎలా ఇస్తారు?




ఇలాంటి ఇంట్లో పుట్టిన పిల్లాడు రేపు గుడి కడతాడా, గొడ్డలి పడతాడా?

**2. పిల్లలు గంటలు, గంటలు ఫోన్‌లోనే ఎందుకు ఉంటున్నారు?**

ఎందుకంటే ఇంట్లో వాళ్ళ మాట వినేవాళ్ళు లేరు. "నాన్నా, స్కూల్లో టీచర్ తిట్టింది" అంటే మీరు "నాకు టైం లేదు, చదువుకో" అంటారు. వాడు అదే బాధని ఇన్‌స్టాలో తెలియని వాడికి చెప్పుకుంటాడు. వాడు "నువ్వు చాలా బాగున్నావ్" అని రెండు మాటలు చెప్తే చాలు, వాడిని నమ్ముతాడు. ఇంట్లో దొరకని ప్రేమని బయట వెతుక్కుంటే మోసమే మిగులుతుంది.

**3. అందరూ ఎందుకు చనిపోతున్నారు?**

డాక్టర్ చదివినవాడు, లాయర్ అయినవాడు, టీచర్ అయినవాడు, 10వ తరగతి పిల్లాడు... అందరూ ఉరి వేసుకుంటున్నారు. ఎందుకంటే మనకి మాట్లాడటం రావడం లేదు. బాధని పంచుకోవడం రావడం లేదు. "నాకు జీతం ఉంది, కార్ ఉంది, ఇల్లు ఉంది. ఇంకేం కావాలి?" అనుకుంటున్నాం. కానీ మనిషికి కావాల్సింది "నేను ఉన్నాను" అని చెప్పే ఒక మనిషి. అది ఇంట్లో కరువైంది.

మరి పరిష్కారం ఏంటి? ఒకరి మీద ఒకరు వేలు చూపించుకోవడం కాదు. ఇద్దరూ మారాలి.

**తల్లిదండ్రులకి నా విజ్ఞప్తి:**

1. ముందు మీ ఫోన్ పక్కన పెట్టండి. మీరు మారితే పిల్లలు ఆటోమేటిక్‌గా మారతారు. పిల్లాడు మీ నుండి నేర్చుకుంటాడు, మీ మాటల నుండి కాదు.
2. రోజుకి 20 నిమిషాలు "No Phone, No TV Time" పెట్టుకోండి. ఆ టైంలో కేవలం కుటుంబంతో మాట్లాడండి. భోజనం కలిసి చేయండి. వాడి స్కూల్ విషయాలు, కష్టాలు అడగండి. జడ్జ్ చేయకండి. కేవలం వినండి.
3. మీ భార్యాభర్తల గొడవ పిల్లల ముందు వద్దు. మీరు కొట్టుకుంటే, వాడు రేపు వాడి భార్యని కొడతాడు. మీ ఇంటి గౌరవాన్ని మీరే కాపాడుకోండి.
4. పిల్లలు అంటేఊఖీ కాదు. "అన్నీ కొనిచ్చాం కదా" అనకండి. వాడికి కావాల్సింది మీ డబ్బు కాదు, మీ టైం. మీ ప్రేమ. మీ భుజం.

**పిల్లలకి నా విజ్ఞప్తి:**

1. తల్లిదండ్రులు చెడ్డవాళ్ళు కాదు, అలసిపోయిన వాళ్ళు. వాళ్ళు కూడా మనుషులే. తప్పులు చేస్తారు. మీ కోసం కష్టపడి వాళ్ళ జీవితాన్ని మర్చిపోయారు. వాళ్ళని అర్థం చేసుకోండి.
2. ఇన్‌స్టాలో 2 నిమిషాలు మాట్లాడిన వాడు నీ వాడు కాదు. 20 ఏళ్ళు అన్నం పెట్టి పెంచిన అమ్మానాన్న నీ వాళ్ళు. ఎవరిని నమ్మాలో తెలుసుకో.
3. చావు అన్ని సమస్యలకు పరిష్కారం కాదు రా. నువ్వు పోతే నీ అమ్మానాన్నలు బతికి ఉండి చస్తారు. నీ బాధని వాళ్ళతో చెప్పు. స్నేహితులతో చెప్పు. టీచర్‌తో చెప్పు. ఒక్కడివే ఏడవకు.
4. ఈరోజు ఒక్కసారి అమ్మని వాటేసుకుని "థాంక్స్ మా" అని చెప్పు. నాన్నతో 5 నిమిషాలు కూర్చో. నీ ఈగో ఏమీ తగ్గదు. కానీ వాళ్ళకి ప్రపంచాన్ని గెలిచినంత ఆనందం ఇస్తుంది.

**చివరి మాట:**

ఇల్లు అనే ఫ్యాక్టరీలో తల్లిదండ్రులు మిషన్లు అయితే, పిల్లలు ప్రొడక్ట్. మిషన్ చెడిపోతే ప్రొడక్ట్ కూడా చెడిపోతుంది.
రెండు మిషన్లు రిపేర్ అయితేనే మంచి ప్రొడక్ట్ వస్తుంది. మంచి సమాజం తయారవుతుంది.
ఈ జూన్ 1న ప్రతిజ్ఞ చేద్దాం.తల్లిదండ్రులుగా: "పిల్లల్ని కనడం కాదు, పెంచుతాం." పిల్లలుగా: "అమ్మానాన్నల్ని భారం కాదు, బాధ్యతగా చూసుకుంటాం."చచ్చాక ఫోటోకి దండ వేసి ఏడ్చేకంటే, బతికుండగానే ప్రేమని పంచుదాం. ఎందుకంటే శ్మశానానికి పూలదండలు మోసే చేతుల కంటే, ఇంట్లో అన్నం కలిపి తినిపించే చేతులు గొప్పవి.ఇంటిని ఇల్లుగా మార్చుకుందాం. అప్పుడే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి. అప్పుడే సమాజం బాగుపడుతుంది.

# నూరేళ్ల జీవితాన్ని అర్థవంతంగా జీవించండి!



వడ్డేపల్లి మల్లేశం

**ఒత్తిడి వద్దు సోదరా! చిత్తయిపోవద్దు సోదరి! నూరేళ్ల జీవితాన్ని అర్థవంతంగా జీవించండి! నెగిటివ్ ఆలోచనలతో జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దు. ఒత్తిడిలో పడితే జీవితమే నిర్వీర్యం అయిపోతుంది .**

ఒత్తిడి ఇవాళ సహజంగా ప్రతి చోటా మాట్లాడుకునే మాట. సంతోషం, ఓపిక, ఓర్పు, నేర్పు, ఉల్లాసం ఉండాల్సిన బదులు వాటి స్థానాల్లో కోపం, అసూయ, ద్వేషం, ఏకాగ్రత లోపించడం, ఒత్తిడికి గురి కావడం, ఆందోళన చెందడం, భయపడడం ఇవి నేడు మానవ జీవితాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే ఇవన్నీ మనిషి తనకు తానుగా తెచ్చుకుంటున్నవే. తన శక్తిని సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేసుకుని ప్రతి పనిని కూడా నెగిటివ్గా ఆలోచించడం వలన ఇవన్నీ దాపరిస్తున్నాయి. సానుకూల దృక్పథాన్ని అవలంబించి, ప్రతి పని నాతో సాధ్యమేనని, ఈ విషయంలో గెలిచి తీరుతానని, సానుకూల ఆలోచనలను కలిగి ఉంటే జీవితం నందనవనమే. అయితే కావాల్సింది అసూయ ద్వేషాలు, కుట్రలు కుతంత్రాలను విడిచిపెట్టడం మాత్రం అవసరం. కానీ నేటి మానవులు వీ టిని పట్టుకొని వేలాడుతున్నారు కనుకనే ఒత్తిడికి గురవుతున్నాడు జాగ్రత్త యువతా!

ఆందోళన చెందడం వల్ల శారీరక మానసిక సమస్యలు ఉత్పన్నం కావడం అవి క్రమంగా పరిణామ క్రమంలో సంతాన ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీసే స్థాయికి చేరడంతో పాటు శారీరక బలాన్ని కూడా కుదించి వేసి బలహీనులను తయారు చేస్తుంది. ముఖ్యంగా స్త్రీ పురుషుల్లో ఇద్దరిని కూడా మానసిక ఒత్తిడి నిరాశపరిచి ఆందోళన గురిచేసినప్పటికీ మగవాళ్లపై మరింత దుష్ప్రభావాలు ఎక్కువ అని వైద్య పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అధిక ఒత్తిడి పైన జరిపిన అనేక పరిశోధనల్లో అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జామిన్ బ్రహ్మబట్ పరిశోధన ప్రకారంగా ఒత్తిడి వల్ల సంతానోత్పత్తికి దారి తీసే వీర్యకణాల సంఖ్య పడిపోయి క్రమంగా బలహీనంగా కదలడానికి సహసంబంధం ఉందని, పురుషులు నిరంతరం ఒత్తిడి కి లోనవడం వీర్యకణాల ఆరోగ్యం పై దుష్ప్రభావం అధికంగా కలవడానికి దోహదపడుతుందని ఒత్తిడిని తగ్గించుకోకపోతే భవిష్యత్తు జీవితం అంధకారమని ఈ పరిశోధన హెచ్చరిస్తున్నది.

### వైద్య పరిశోధనలు ఒత్తిడి వల్ల అనర్థాలు

శాస్త్ర సాంకేతిక రంగాలలో కొనసాగిన పరిశోధనల సారాంశాన్ని జనానికి సంబంధితులకు ముఖ్యంగా ప్రస్తుతం యువతి యువకులకు తెలియజేయడం ద్వారా జరుగుతున్న పొరపాట్లు చేస్తున్న తప్పులు సవరించుకోవలసినటువంటి పరిస్థితులను అంచనా వేయడానికి ఆస్కారం ఉంటుంది. ముఖ్యంగా యువతి యువకులకు ప్రధానమైనటువంటి సంతాన సమస్యను ఫోకస్ చేస్తూ జీవితమే నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉన్నదని తెలిపే ఈ పరిశోధన చాలా అత్యంత బాధాకరం. అందుకే యువతి యువకుల్లారా జాగ్రత్త మీ ఒత్తిడిని నివారించుకోండి. పురుషులకు సంబంధించిన అంశం ఈ వ్యాసంలో ప్రధానంగా ఫోకస్ చేసినప్పటికి సంతానోత్పత్తి ఉబయుల కృషి ఫలితమే కదా! ఆ అవగాహనా ఇరువర్గాలకు ఉండాలని కోరుకుంటూ సంతానోత్పత్తితో హాయిగా సాగిపోండి.

తాత్కాలికంగా ఒత్తిడితో పెద్దగా ప్రమాదం లేదు కానీ రోజులు వారాలు నెలపాటు కంటిన్యూగా ఒత్తిడి జరిగినట్లయితే నిద్ర దెబ్బ తినడంతో పాటు శక్తి సన్నగిల్లి మానసిక స్థితిలో మార్పు జరిగి బరువు పెరగడంతో పాటు లైంగిక వాంఛ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఇదే క్రమంలో కొందరు దుర్ వ్యసనాలకు కూడా పాల్పడి తమ అస్తిత్వాన్ని బాధ్యతలను కోల్పోతే మరింత కష్టమే కదా!

సాధారణంగా ఒత్తిడి కలిగినప్పుడు శరీరము కార్టీ సాల్ అడ్రినలిన్ వంటి హార్మోన్లను విడుదల చేస్తుంది ఈ విడుదలయ్యే హార్మోన్లు నిరంతరం ఒత్తిడి వల్ల మంచికి బదులుగా చెడు చేసే అవకాశం ఎక్కువగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణం అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

--- సంతానోత్పత్తిలో ప్రధాన భాగమైనటువంటి శుక్రకణాల ఉత్పత్తి, పరిపక్వత,వీర్యంలో కలిసిపోవడానికి సుమారు రెండు మూడు నెలల సమయం పడుతుంది. ఈ పరిస్థితుల్లో దీర్ఘకాలిక అలసట నిద్రలేమి ఒత్తిడి గనుక ఉన్నట్లయితే శుక్రకణాల ఉత్పత్తిని నేరుగా దెబ్బతీసే ప్రమాదం ఎక్కువ.

--- అధిక ఒత్తిడి స్థాయి వల్ల శుక్రకణాల సంఖ్య తగ్గిపోవడం, బలహీనపడడం, బలహీనంగా కదలడం, ఆకారం కోల్పోవడం వంటి దుర్లక్షణాలకు దారితీస్తుందని పరిశోధనలు తెలుపుతున్నాయి. ఒక పరిశోధన ప్రకారంగా మధ్యస్థాయి ఒత్తిడి ఉన్న వారితో పోలిస్తే అధిక స్థాయి ఒత్తిడి ఉన్న వాళ్ళలో వీర్యకణాల సాంద్రత సంఖ్య పెద్ద మొత్తంలో తగ్గినట్లు పరిశోధన తేలింది.



ఈ పరిస్థితుల్లో అర్థవంతమైనటువంటి జీవితం గడపడం ద్వారా తనకు తన కుటుంబానికి సమాజానికి గుర్తింపు తీసుకు రావలసినటువంటి సందర్భంలో యువత ఈ రకంగా నిర్వీర్యం కావాల్సిందేనా? పరిష్కారాలు లేవా? కష్టతరంగానైనా ఆచరిస్తే ఫలితాలు లేకపోలేదు కదా!జీవిత భాగస్వామిలో ఈ అవగాహన కల్పించడం ద్వారా పరిస్కారాన్ని మరింత దగ్గరగా చూడవచ్చు. ఒక్కసారి ఆలోచిద్దాం.

ఒత్తిడిని నివారించుకోవడం ద్వారా

### సంతాన ఉత్పత్తి శక్తిని పెంచుకోవడానికి మార్గాలు

ప్రధానంగా నిద్ర లేకపోవడం, డ్రగ్స్కు అలవాటు పడడం, మద్యం తాగడం, వంటివి ప్రధానంగా ఒత్తిడికి కారణాలు. స్నేహ సంబంధాలు కూడా ఈ ఒత్తిడి శక్తిని మరింత పెంచే ప్రమాదం లేకపోలేదు. కారణాలు విశ్లేషించుకుని అందుబాటులో ఉన్న అంశాలను ఆచరించి జీవితాన్ని ఫ లవంతం చేసుకుందాం.

-- టీవీ కంప్యూటర్ సెల్ఫోన్ వంటి డిజిటల్ వ్యాపకమనేది ప్రధానంగా ఒత్తిడి కలిగించే పెద్ద శక్తులు. వీటి బారిన పడకుండా సాధ్యమైనంత తగ్గించుకోవడమే శరణ్యం.

--- వీర్యకణాల ఉత్పత్తి సంతాన సాఫల్యతకు ప్రధానమైనటువంటి టెస్టోస్టిరాన్ హార్మోన్ను నిద్ర ప్రభావితం చేస్తుంది. ఏడు నుండి తొమ్మిది గంటలు నిద్ర ఉంటే హార్మోన్ ఉత్పత్తికి డోకా ఉండదు.

-- ప్రస్తుత యువత శారీరక వ్యాయామం కంటే ప్రధానంగా ఒకే దగ్గర కూర్చుని టీవీ సెల్ ఫోన్ కంప్యూటర్ కి అలవాటు పడ్డ రోజులివి. అలా కాకుండా క్రమం తప్పని శారీరక శ్రమకు అలవాటు పడితే బరువు తగ్గించుకోవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి గణనీయంగా యంగా పెరుగుతుంది. శారీరక శక్తి పటిష్టమవుతుంది. అధిక బరువు వీర్యకణాల ఉత్పత్తిని ప్రేరేపించే అవకాశం ఉంది అందుకే బరువు తగ్గించుకోవడం చాలా అవసరం.

-- నికోటిన్, గంజాయి, ఆల్కహాల్ డ్రగ్స్, వైన్స్ వీర్యకణాలు తగ్గిపోవడానికి బలహీనంగా కదలడానికి అసాధారణ కణ ఆకృతులకు కారణమవుతున్నాయి కనుక వెంటనే రద్దు చేసుకోవాలి.

ఒత్తిడి దీర్ఘకాలికంగా గనక కొనసాగినట్లయితే దాని ప్రభావం సంతానోత్పత్తి సమర్థత పైన పడుతుంది. అందువల్ల ఒత్తిడి కారణాలను గుర్తించి అది పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో యువత ముఖ్యంగా భార్యాభర్తలు కుటుంబ సభ్యులు కూడా సహకరించవలసినటువంటి అవసరం ఉంటుంది. ఒత్తిడి ప్రధానంగా యువకుల పైన ప్రత్యక్ష ప్రభావాన్ని చూపినప్పటికీ దానివల్ల జరిగే పరిణామాలు సంబంధాలు స్త్రీ పురుషులు ఇద్దరికీ కూడా సంబంధించిన అంశాలుగా చూడవలసి ఉంటుంది. అందుకే యువతి యువకులుగా భార్యాభర్తలు గా కలిసి ఉన్న సందర్భంలో నిరాశ నిస్పృహ ఒత్తిడికి గురైన సందర్భాల్లో ఈ అవగాహన ఉంటే పరస్పరం సహకరించుకోవడానికి, క్రమంగా తగ్గించుకోవడానికి, ఉత్సావంతమైన వాతావరణాన్ని కల్పించడానికి అవకాశం ఉంటుంది.అందుకే ఈ లక్షణాలు ఈ ప్రభావాలు వైరుధ్యాలు స్త్రీ పురుషులు ఇద్దరికీ కూడా అవగాహన కలిగి ఉండవలసిన అవసరం చాలా ఉన్నది. పురుషుల్లో ఒత్తిడి వల్ల వీర్యశక్తి క్రమంగా నశిస్తుందని చెప్పుకున్నాం మరి స్త్రీలలో ఒత్తిడి కూడా నెగిటివ్ ఆలోచనలకు అయిష్టతకు ఆందోళనకు దారి తీసినప్పుడు కూడా స్త్రీ పురుషులు ఇద్దరి మధ్యన సఖ్యత లేకుంటే అది కూడా అనర్థమే కదా! అంటే ఒత్తిడి పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా అనర్థ హేతువే. ఆ రకంగా ఈ సమస్యను ఉమ్మడి సమస్యగా ఆలోచిస్తేనే పరిష్కారం దొరుకుతుంది.



## ఆలు లేదు చూలు లేదు....ఇహెచ్ఎస్ కటింగ్ మొదలు.



**జనసైన్యం సిటి**
సిఎం, డిప్యూటీ సిఎం జోక్యం చేసుకొని కోతలను రద్దు చేయాలి.ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని టీ ఆర్ టీ ఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పోరెడ్డి దామోదర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు
విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు.నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో....అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని వీరు డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని పోరెడ్డి దామోదర్ రెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణ ద్రోహులందరు ఒక్కటైనా పవన్ కళ్యాణ్ ను ఏమీ చేయలేరు.



**జనసైన్యం సిటి**
తెలంగాణలో జనసేన పార్టీ రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరిగి బలపడుతున్నది కాబట్టే ఓర్చుకోలేని ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు ఆయన తొత్తులు కొంతమంది లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లలందరు ఒక్కటై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం రోజున తెలంగాణ చౌక్ లో కళ్యాణ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బేతి మహేందర్ రెడ్డి, కందుల రాజీ రెడ్డి లు, జనసైనికులు ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్ర పటం పై చెప్పులతో కొట్టి చిత్రపటాన్ని తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకున్నట్టు నటించి ఆయన తొత్తులైన అర్బన్ నక్సలైట్లు, లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ఉద్యమ ద్రోహులు, సనాతన హైందవ ధర్మ వ్యతిరేకులందరు ప్రణాళిక ప్రకారం పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేయడం, వ్యక్తిగత దూషణలు చేయడం లాంటివి చేస్తున్నారని వాటన్నింటిని తిప్పికొట్టడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఇలాంటి లెఫ్ట్ భావజాలం గల వ్యక్తులను జనసైనికులు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ఆయనను ఏమీ చేయలేరని, తెలంగాణలో జనసేన పార్టీ పటిష్టత కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, తెలంగాణ ప్రజల మనసులో ఉన్న భావాలనే పార్టీ ఎజెండాగా పార్టీ దూసుకుపోతుందని, అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందనే విషయాన్ని జీర్ణించుకొలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, వీటన్నింటిని తిప్పి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ కందుల రాజీ రెడ్డి, వొడ్నల రాజు, కాసా రాజు, పొన్నాల తిరుపతి, కళ్యాణ్ సేన కరీంనగర్ సభ్యులు సామ చరణ్ రెడ్డి, గూడూరి రామ్, యశ్వంత్రావ్, నాయిని రవి వర్మ, రాకేష్, మల్లయ్య, శ్రీనివాస్ రావు, కళ్యేపెల్లి,సాత్విక్, హర్ష, శ్రీనివాస్, శివాజీ, సురేష్, ప్రవీణ్, శ్రీధర్, అభిషేక్, హరీష్, సృజన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి పాలకులకు ఆదర్శం అహల్య బాయి హోల్కర్



**జనసైన్యం సిటి**
నేటి పాలకులకు ఆదర్శంరాజామాత మహారాణి అహల్య బాయి హోల్కర్ అని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అన్నారు. అహల్య బాయి హోల్కర్ జయంతి సందర్భంగా గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అహల్య బాయి గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుకార్యక్రమాన్ని ఉద్దేశించి రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ మాట్లాడుతూ అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి తన 30 సంవత్సరాల పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు 108 శివలింగాలను ఏర్పాటు చేసిందన్నారు. అంతేకాకుండా కాశీ నుండి కన్యాకుమారి వరకు 157 ఆలయాలను పునరుద్ధరించి, విగ్రహ పునః ప్రతిష్ట చేశారని తెలిపారు. అలాగే విదేశీయులు ధ్వంసం చేసిన ఆలయాలను ఆమె తిరిగి నిర్మించారని, అనేక సత్రాలను ఏర్పాటు చేసిన మహనీయులు ఆమె అన్నారు. దానధర్మములతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్ననలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హటరీల్కర్ అని అన్నారు .కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ రంగ్ దేవ్ కతే, భాస్కర్, గణేష్ ,మదన్, రాహుల్, ఓం కుమార్, సునీల్ ,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఇంగ్లీష్‌పై ఆత్మవిశ్వాసం నింపిన 'స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్'



**జనసైన్యం సిటి**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా గారి దూరదృష్టి, వినూత్న ఆలోచనలకు అనుగుణంగా, గౌరవనీయులైన అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ గారి ప్రత్యేక చొరవతో నిర్వహించిన 15 రోజుల 'స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్' నేటితో (మే 31) విజయవంతంగా ముగిసింది.ఈ ఉచిత వేసవి శిక్షణా శిబిరంలో జిల్లాలోని వివిధ జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

**నైపుణ్యాల బోధన అత్యుత్తమ సౌకర్యాల కల్పన**
పారామిత హెరిటేజ్ స్కూల్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ శ్రీ హనుమంతరావు గారు ప్రతిరోజూ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా, వివిధ సరదా కార్యక్రమాలు, సంభాషణా వ్యాయామాల ద్వారా ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలు మరియు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించారు.
ఈ శిక్షణా శిబిరం నిర్వహణకు పారామిత స్కూల్ ఆవరణలో అత్యుత్తమ వసతులు, ల్యాబ్ సౌకర్యాలు కల్పించిన పారామిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు గారికి మండల విద్యాధికారి శ్రీ ఎ. ప్రభాకర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపు**
క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థుల నుండి సేకరించిన ఫీడ్‌బ్యాక్ ఫారాల ప్రకారం, ఇంగ్లీష్ నేర్చుకోవడంపై విద్యార్థులలో గణనీయమైన మార్పు కనిపించింది.
నర్సింగోజు సహస్ర (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ ఒద్యారం మాట్లాడుతూ, "ఈ క్యాంప్‌కు రాకముందు నాకు ఇంగ్లీష్‌లో మాట్లాడాలంటే చాలా భయం ఉండేది. కానీ హనుమంతరావు సార్ మమ్మల్ని ఎప్పుడూ తప్పులు చేసినా ధైర్యంగా మాట్లాడమని ప్రోత్సహించారు. ఇప్పుడు నాలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడగలుగుతున్నాను" అని తెలిపారు.మణిశైలు, టీజీఎంఎస్ ఎలగందల్ మాట్లాడుతూ, "రోజువారీ వర్క్‌షీట్లు, స్పీకింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాలు నా ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఇప్పుడు ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను ధైర్యంగా చదవగలననే నమ్మకం వచ్చింది" అని చెప్పారు.సలువాజీ సాయినిత్య (9వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ ఒద్యారం మాట్లాడుతూ, "పారామిత స్కూల్‌లో మాకు కల్పించిన వసతులు, వ్యక్తిగత శ్రద్ధ, ప్రోత్సాహం వల్ల ఇంగ్లీష్ నేర్చుకోవడం చాలా సులభమైంది. ఈ క్యాంప్ నా ఆత్మవిశ్వాసాన్ని ఎంతో పెంచింది" అని పేర్కొన్నారు.
విద్యార్థుల స్పందనలను బట్టి ఈ శిబిరం వారి ఇంగ్లీష్ సంభాషణా నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో మరింత మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వారిని ప్రోత్సహించినట్లు స్పష్టమైంది.

**సర్టిఫికెట్ల పంపిణీ**
క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థులకు మండల విద్యాధికారి శ్రీ ఎ. ప్రభాకర్ రావు మరియు పారామిత హెరిటేజ్ స్కూల్ డైరెక్టర్ శ్రీ హనుమంతరావు చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా కి, అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ కి, అలాగే పారామిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు గారికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బడిబాట కార్యక్రమం విజయవంతం



**జనసైన్యం సిటి**
మల్లాపూర్ మరియు గోపాలరావుపల్లి గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ శ్రీమతి కొలేపాక కవిత, ప్రధానోపాధ్యాయులు శ్రీ సలువాజీ నాగేశ్వరరావు , పీఎస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీ రమేష్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.సర్పంచ్ శ్రీమతి కొలేపాక కవిత ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు (Admissions) చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి (MEO) ఎనుగు ప్రభాకర్ రావు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, అత్యుత్తమ మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, సాంకేతిక పరిజ్ఞానంతో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, ప్రోగ్రెస్ కార్డులు, మధ్యాహ్న భోజన పథకం మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ సౌకర్యాల గురించి వివరించారు.ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరిస్తూ విద్యార్థుల ప్రవేశాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించగా, పలువురు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.

## భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పప్పుల సురేష్ నియామకం.

**జనసైన్యం సిటి**




భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ (BMSRU) రాష్ట్ర అధ్యక్షుడిగా BMS నాయకులు పప్పుల సురేష్ నియమితులయ్యారు.కార్మిక ఉద్యమంలో ఆయనకున్న అనుభవం, అంకితభావం,గుర్తిస్తూ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. మెడికల్ రిప్రజెంటేటివ్‌లు,సేల్స్ రిప్రజెంటేటివ్‌లు మరియు ఫార్మా రంగ ఉద్యోగులు నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.పెరుగుతున్న పనిభారం,ఉద్యోగ భద్రత లేకపోవడం, లక్ష్యాల పేరుతో మానసిక ఒత్తిళ్లు,కార్మిక చట్టాల అమలులో లోపాలు వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఉద్యమాన్ని నిర్మించేందుకు పప్పుల సురేష్ కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉద్యోగుల హక్కుల పరిరక్షణే నా ప్రధాన లక్ష్యం.రాష్ట్రంలోని ప్రతి మెడికల్ మరియు సేల్స్ ఉద్యోగికి BMSRU అండగా నిలుస్తుంది.సంఘటిత శక్తితో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడుతాము" అని పేర్కొన్నారు.పప్పుల సురేష్ నియామకంపై రాష్ట్రవ్యాప్తంగా దీమీ నాయకులు,కార్మిక సంఘ ప్రతినిధులు, మెడికల్ మరియు సేల్స్ రంగ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో BMSRU మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నియామకానికి సహకరించిన BMS రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ కి,రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## 40 వ డివిజన్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడండి.

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



**జనసైన్యం సిటి**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ హనుమాన్ నగర్, కోతిరాంపూర్, తిరుమల నగర్, బాలాజీ నగర్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. 40 డివిజన్లో ఎక్కడబడితే అక్కడ పదుల సంఖ్యలో కుక్కలు తిష్ట వేస్తూ దారి వెంబడి వెళ్లే పాదాచారులపై, వాహనదారులను వెంబడించి ఎగబడుతూ పై పైకి వెళుతూ స్వైర విహారం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కుక్కల బెడద వల్ల రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని కుక్కలను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఉండడం వల్ల రోడ్లపై ప్రజలు వెళ్లడానికి భయపడుతున్నారని పిల్లలు ఇంటికి పరిమితమవుతూ భయాందోళన గురవుతున్నారని, రాత్రి వేళల్లో కుక్కల మొరుగుడుకు నిద్రాహారాలు మానాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలను ఏరి వేయుటకు మున్సిపల్ నుండి నిధులు కేటాయించి ప్రతి వీధిలో ఉన్న కుక్కలను వెంటనే వేరే ప్రాంతాలకు తరలించాలని పాఠశాల ప్రారంభాలకు సమయం దగ్గర పడుతున్నందున పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని గతంలో చాలామంది కుక్కల దాడులకు గురి అయి ఆసుపత్రుల పాలయ్యారని, కుక్కలు కరిస్తే అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు కళ్లు తెరిచి 4వ డివిజన్ సందర్శించి కుక్కలను ఏరి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మునిసిపల్ ముందు ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.



## నూతన చొప్పదండి మండల కమిటీ ఎన్నిక.



**జనసైన్యం సిటి**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి నూతన మండల కమిటీని జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ శనివారం రోజు జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ప్రకటించడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా మామిడిపల్లి మణికంఠ మండల అధ్యక్షులుగా శివ నిఖిల్. మండల కార్యవర్గం శంకర్, శివప్రసాద్, వినయ్, అరుణ్, అక్షయ్ లను ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు శివ నిఖిల్, మణికంఠ మాట్లాడుతూ భవిష్యత్తులో చొప్పదండి మండల కేంద్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటాలకు సన్నద్ధమవుతామని తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి పౌష్టిక మన ఆహారం అందించాలి వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్లో ఉన్న కాస్మోటింగ్ చార్జీలను విడుదల చేయాలని అన్నారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై అవనిత్యం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్, మనీ, శివమణి, నవదీప్,ఆది వరుణ్, సందేశ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఆఫ్జల్ కు పదవి విరమణ శుభాకాంక్షలు

**జనసైన్యం సిటి**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ, జనగామ నందు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన జరిగిన మహమ్మద్ ఆఫ్జల్ పదవి విరమణ సమావేశంలో ప్రిన్సిపాల్ మేడం మాట్లాడుతూ ఆఫ్జల్ సార్ గత 36 సంవత్సరాలనుండి ఒకేషనల్ లెక్చరర్ ( ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నీషియన్ ) గా సేవాలు అందించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు కు భరోసా కల్పించారు మరియు కొన్ని రోజులు ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పని చేయడమే కాకుండా ఇంటర్మీడియట్ లో వివిధ రకాల డ్యూటీలు సంక్రమంగా నిర్వహించి అధికారుల ప్రశంశాలు పొందారని ఆమె తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రిటర్మెంట్ అనేది సహజమని ఆమె అన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా మహమ్మద్ ఆఫ్జల్ ఆరోగ్యం గా ఉండాలని, ప్రశాంతమైన జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ వై శ్రీకాంత్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవి ప్రసాద్ కళాశాల లెక్చరర్స్ డాక్టర్ వరూధిని, కాపర్తి శ్రీనివాస్, సేవా, నాగేందర్, నీతా మేడం పాల్గొని ఆఫ్జల్ సార్ కి శుభాకాంక్షలు తెలిపి, సన్మానం చేయడం జరిగింది.

## రైతు బాంధవుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జనసైన్యం సిటి**
గంగాధర ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం ధాన్యం కొనుగోళ్ల విషయంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అర్థరహితమని, రైతుల పేరుతో చొప్పదండి నియోజకవర్గం లో చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ మండిపడ్డారు. ఆదివారం గంగాధర ప్రజా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై బురదజల్లడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నారాయణపూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినందుకే చట్టం తన పని తాను చేసుకుపోయిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, కొనుగోలు కేంద్రం నడిపిస్తున్న మహిళ పై దుర్భాశలాడితే ఏ ప్రభుత్వంలోనైనా చర్యలు తప్పవని, దీనికి రాజకీయ రంగు పూయడం సిగ్గుచేటన్నారు. చట్టాన్ని గౌరవించకుండా, పోలీసులపై ఒత్తిడి తేవాలని చూడటం సుంకే రవిశంకర్ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందని పూడూరు, ఆర్నాకొండ లో ధర్నా చేస్తే ఎవరిని అరెస్ట్ చేయలేదని గుర్తు చేశారు.గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులను రోడ్లపై ఏడిపించిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. నాడు వడ్లు కొనకపోతే ప్రశ్నించిన రైతులపై సంకెళ్లు వేసి జైలుకు పంపిన చరిత్రను ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. సొంత పార్టీ కార్యకర్తల పైనే కేసులు నమోదు చేయించి, పోలీసుల చేత కొట్టించిన ఘన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ది అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గంగాధర మండలంలో నిరంతరాయంగా ధాన్యం జరుగుతోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల ఇబ్బందులను తొలగిస్తున్నారని, ఆయనపై చౌకబారు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రవిశంకర్ ఇప్పటికైనా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం మానేసి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచులు వేముల భాస్కర్, లింగాల లింగయ్య, రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, దీకొండ మధు, గుండవేని తిరుపతి,ఆరే రాజశేఖర్ , కొల్లిపాక మల్లేశం,ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్ , గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీల్లో డిటీప ఇష్టారాజ్యం..!

**హైదరాబాద్ జనసైన్యం**
ఊరందరిది ఒకదారైతే ఉలిపికట్టది మరోదారి అన్నట్లుంది రాష్ట్రంలో బదిలీల ప్రక్రియలో డిటీఏ ది. డిటిఏ (డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్)
సిబ్బంది ఒంటెద్దు పోకడలకు తోడు శాఖాధిపతి నిర్లక్ష్యం వెరసి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల విషయంలో డిటిఏ సిబ్బంది అనేక అవకతవకలు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అవకతవకలపై ఉద్యోగ సంఘాలు సహా ట్రెజరీ సిబ్బంది, ఉద్యోగులు ఫిర్యాదులు చేసిన ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్టు వివరించడంపై సర్వత్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ ఉత్తర్వులోని విధానాల ప్రకారము కాకుండా డిటిఏ సిబ్బంది స్వలాభపేక్షతో వారి వ్యక్తిగత విధానాలతో ఉద్యోగులను బదిలీ చేసి గత శనివారం రాత్రి 11:30 నిమిషాలకు ఫోన్ల ద్వారా పంపించడం జరిగింది .ఉద్యోగులు అందరూ రాత్రి ఆందోళనలతో నిద్రపోకుండా తెల్లవారి తోటి ఉద్యోగులతో తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు. విచిత్రంగా వారు పెట్టిన ఆప్షన్ లలో వారిని ట్రాన్స్ఫర్ చేయకుండా కొందరికి ఫోకల్ -నాన్ఫోకల్ అని , స్పౌస్ స్టేషన్లనీ వారి ఇష్టానుసారం బదిలీ చేశారు. కనీసం వికలాంగులని కనికరం లేకుండా వారు కోరుకున్న చోటుకు భిన్నంగా బదిలీలు చేయడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మరి కొంతమందికి రికమండేషన్స్ ద్వారా రిటెన్షన్ ఇవ్వడం శోచనీయం. ఇక కొన్ని ఉద్యోగ సంఘాల నాయకులకు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా వారికి ఫోకల్ నాన్ఫోకల్ ని, లాంగ్ స్టాండింగ్ ని , డిసిప్లినరీ కేసులనుగానీ ఏవి పట్టించుకోకుండా కోరుకున్న చోటికి బదిలీ చేశారు. వారికి అనుకూలంగా లేకపోతే కేవలం సంఘ నాయకుడు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక లెటర్ ని పెడితే కొంతమంది ట్రాన్స్ఫర్లను నిలిపివేయడం జరిగింది . అలాగే ఉద్యోగ సంఘాల నాయకులను కనీసం గతంలో వారి రిప్రజెంటేషన్ గాని వారి యొక్క జెన్యూనిటీ పరిశీలించకుండా గుడ్డిగా ప్రతి ఆఫీస్ బేరర్ ను ప్రతి సంఘ నాయకునికి రిటెన్షన్ ఇవ్వడం జరిగిందని ఉద్యోగులు వాపోతున్నారు. ఇది ఇలా జరుగుతున్నా ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం వారి బాధ్యత రాహిత్యానికి నిదర్శనం. జీవోలను అంశాలను ఖచ్చితంగా పాటించవలసిన ఆర్థిక శాఖలోనే ఈ విధంగా ఉంటే ఇక మిగతా శాఖలలో ఈ జీవో అమలు తీరుపై ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా 2026 లో జరిగిన జనరల్ ట్రాన్స్ఫర్ అమలును ప్రభుత్వం పునః పరిశీలించి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ జేఏసి తో ప్రభుత్వం చర్చలు జరపాలి




**జనసైన్యం సిటి**
తెలంగాణ జేఏసీకి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నిన్న 2000 కోట్లను విడుదల చేస్తూ 2024 మార్చ్ నుండి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను విడుదల చేస్తున్నామని అందులో ముఖ్యంగా జిపిఎఫ్ 2025 అక్టోబర్ వరకు 100% వస్తుందని, కమ్యూటేషన్ కూడా 2025 మే వరకు పంపిణీ జరిగిందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాలామంది రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు రాక ఆందోళన చెందుతున్నారని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా జిపిఎఫ్ 100% రాలేదని, కేవలం 2025 మార్చి వరకు మాత్రమే కొందరికి వచ్చిందని అదేవిధంగా కమ్యూటేషన్ కూడా మార్చి 2025 వరకు చాలా తక్కువ మందికి వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏజీ జిపిఎఫ్ 100% ప్రకటించి జెడ్పి జిపిఎఫ్ ను విస్మరించినదని తప్పుడు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన చెందుతూ అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. రిటైర్మెంట్ బకాయిల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బకాయిల సాధనకు కృషి చేసిన రాష్ట్ర జేఏసీకి కృతజ్ఞతలు తెలుపుతూ.....

రాష్ట్ర జేఏసీతో మరియు జైంట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన విధంగా ప్రభుత్వం 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల జేఏసీతో చర్చలు జరిపాలని అప్పుడే సరైన సమాచారం రిటైర్డ్ ఉద్యోగులకు అందుతుందని డిమాండ్ చేశారు.

100 రోజుల్లో 6000 కోట్లను రిటైర్మెంట్ బకాయిలు చెల్లిస్తానని ప్రభుత్వం ప్రకటించినప్పటికి అది సరి అయింది కాదని, 6000 కోట్లతో బకాయిలు మొత్తం తీరవని , రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలుగ వేచి చూస్తున్న వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపడం లేదని, వారి సమస్యను ప్రభుత్వం పరిష్కరించడం లేదని, వారు నానా అవస్థలు పడుతున్నారని ఇప్పటికే చాలామంది చనిపోయారని ఇంకా చనిపోయి స్థితిలో ఉన్నటువంటి రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే వారికి రావలసిన బకాయిలను 100 రోజుల్లో ఏక మొత్తంగా చెల్లించాలని కోహెడ చంద్రమౌళి మరియు కొంపెల్లి బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు.


30 Years OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.

# మనిషి విలువ పెరగాలంటే?

మనిషి ఆలోచనే
మనిషి వ్యక్తిత్వం
మనిషి ఉనికి
మనిషి ధనం కన్న
మనిషి గుణం మిన్న
సిరి సంపదలు చూసి
ఇచ్చే విలువ నీటి
మీది బుడగలంటిది
క్షణ కాలములో
కరిగిపోతుంది
సద్గుణ సంపదను చూసి
ఇచ్చే విలువ గౌరవం
శాశ్వత కీర్తి శిఖరమై
నిలిచిపోతుంది
పలికేమాటల్లో నిజాయితీ
చేతల్లో నమ్మకం ఉంటే
సమాజంలో విశ్వసనీయత
పెరుగుతుంది
నీవు చేసే నిస్వార్థ సేవ
జనం గుండెల్లో
శాశ్వతంగా నిలిచిపోతుంది
సమాజానికి స్ఫూర్తిగా
నిలిచిపోతుంది
అహంకారం మదం వదులు
అందరిలో నీ ప్రతిష్ఠ పెరుగు
ఆర్తులను ఆపన్నులను
ఆదరించి బతికితే నీ బతుకు
చరితార్థ మౌతుంది
ఆత్మగౌరవం నీ భూషణ మైతే
సమాజములో నిజమైన
మానవీయత వర్ధిల్లుతుంది
కోపం వద్దు ఓపికే ముద్దు
ఉన్నత స్థాయి ఆలోచనలతో
ఉత్తమ వ్యక్తిగా ఎదగాలి
సత్ సంకల్పంతో
నిరంతర శ్రమిస్తే నీవు
లక్ష్యానికి చేరుకుంటావు
గమ్యాన్ని ముద్దడుతావు
విజయం నిన్ను వరిస్తుంది
ఆడంబరాలు వద్దు
అంకిత భావం నీ హద్దు
కావాలి అభివృద్ధి నీ పద్దు
కావాలి చైతన్యం నీ బాటైతె
ప్రగతి పురోగతి పరిఢవిల్లి
సామాజిక ఆర్థిక సాంస్కృతిక
పునర్జీవనం వికసిస్తుంది
మంచి తనం మానవత్వమే
నిజమైన విలువలు
మంచితనం పెంచు
మంచి తనాన్ని పంచు
మనిషిగా నిలిచిపో
చీకటిని పారద్రోలి
వెలుగు దివ్వెవై నిలిచిపో


నేదునూరి కనకయ్య

# ముగిసిన కరీంనగర్ బిజెపి శిక్షణ తరగతులు




రెండు రోజులు.... 12 సెషన్స్...., బిజెపి కీలక నేతల దిశా నిర్దేశంతో కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణ తరగతులు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కరీంనగర్ బిజెపిలో వివిధ స్థాయిలో ( రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి ) పనిచేస్తున్న కార్యకర్తలు నాయకుల కోసం శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి ) లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ న మహా అభియాన్ పేరుతో శిక్షణ తరగతులు ప్రారంభించింది. శిక్షణా తరగతులలో 346 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ . రామచందర్ రావు శిక్షణ తరగతులను ప్రారంభించి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంస్థాగత బలోపేతం , భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. అలాగే పార్టీ నీ మరింత బలోపేతం చేసే దిశలో 12 కీలక అంశాలపై బిజెపి రాష్ట్ర ముఖ్య కీలక నేతలు అయ్యంగారీ ప్రభాకర్ రెడ్డి, దేవకి వాసుదేవరావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమ , , గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పో రెడ్డి కిషోర్ , రంజిత్ మోహన్, మురళీధర్ రావు , కడగంచి రమేష్ , కరీంనగర్ ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను జి ల ద్వారా పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో అంశంపైబిజెపి ముఖ్య నేతలు 45 నిమిషాలనుండి గంటకు పైగా ప్రసంగించారు. పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతం , లక్ష్యాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలి.? అధికారంలోకి రావాలంటే ఏమి చేయాలి..? పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం ఎలా..? ప్రజాక్షేత్రంలో ఏయే కార్యక్రమాలు చేపట్టాలి..? లనే ప్రధాన అంశాలే ఎజెండాగా బిజెపి రెండు రోజుల శిక్షణ తరగతులు జరిగాయి.

శిక్షణ తరగతుల ముగింపు (సమరోప్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి. హెచ్ .విద్యాసాగర్ రావు హాజరై మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి, పార్టీ నీ మరింత విస్తరించడానికి కృషిచేయాలన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విషయాలను , అంశాలను ఆచరించి బిజెపి నీ బలమైన శక్తిగా తీర్చిదిద్ది, సమాజంలో మంచి నాయకులుగా, కార్యకర్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. శిక్షణా తరగతుల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి , సాయిని మల్లేశం , ఎర్రబెల్లి సంపత్ రావు , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు గుగ్గిలపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్ , పుప్పాల రఘు , దండు కొమురయ్య లతోపాటు కార్పొరేటర్లు , సర్పంచులు , ప్రజా ప్రతినిధులు , మండలాల , జోన్ అధ్యక్షులు, వివిధ మోర్చా బాధ్యులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపురం నిర్మాణం కోసం సన్నాహాలు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాజగోపుర నిర్మాణం కోసం సన్నాహాలు జరుగుతున్నాయి.ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రాజగోపురం నిర్మాణం నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేవాలయ ప్రాంగణం ను ర జగోపురం నిర్మాణం కోసం మ్యాప్‌ను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి రాజేష్, రాజ గోపురం నిర్మాణ దేవాలయ కమిటీ కలిసి. దేవాదాయ శాఖ అధికారులను ఘనంగా సన్మానించారు. . రాజగోపురం నిర్మాణ మంజూరు ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా సహకరించాలని అధికారులను కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ గోపురం నిర్మాణ కమిటీ సభ్యులు మాదం రాజేందర్, సురకంటి చంద్రశేఖర్ రెడ్డి, వడ్డం శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ పెద్దపల్లి రాజు, బండి శ్రీను, వడ్ల రాజేష్, భూరం వైకుంఠం, రొయ్యల సత్యం, దేవరాజ ,గంగారం అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రిహాబిలిటేషన్ సెంటర్ లో ఆలయన్స్ పొగాకు వ్యతిరేక దినం




**జనసైన్యం సిటి**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం మే 31ను పురస్కరించుకొని ఈరోజు జిల్లా కేంద్రం లోని అశోక్ నగర్ లో ప్రకృతి ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖ సహకారం తో నిర్వహిస్తున్న డి అడిక్షన్ మరియు రిహాబిలిటేషన్ సెంటర్ లో ఆలయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సంస్థ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.పొగాకు మరియు నికోటిన్ వల్ల కలిగే ప్రాణాంతక నష్టాల గురించి ఆలయన్స్ ఇంటర్నేషనల్ టాస్క్ ఫోర్స్ సభ్యులు, ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ నాగేశ్వర్ గాలిపల్లి అవగాహన కల్పించారు.పొగాకు (సిగరెట్లు, గుట్కా, ఖైనీ, అంబార్ మొదలైనవి) వాడకం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ సమస్యలు వస్తాయని . వీటిని వాడటం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం , మరియు ధూమపానం,గుట్కాలు మానేయాలని ప్రోత్సహించడం తమ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. సిగరెట్లు గుట్కాలు పొగాకు సంబంధ అలవాటు మానాలనుకొనేవారు 6301475875 శ్రీశీ గాని లేదా నేషనల్ టొబాకో క్విట్‌లైన్1800-11-2356 టోల్ ఫ్రీ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి సంస్థ సోషల్ వర్కర్ సంతోష్, విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగుల జీతాల దోపిడీ!

**జనసైన్యం సిటి**

ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న అధికారుల తుగ్లక్ చర్యలు, వెంటనే సీఎం జోక్యం చేసుకోకపోతే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆగ్రహ జ్వాలలు తప్పవు! హెల్త్ కార్డ్సకు సంబంధించిన విధివిధానాలు లేవు. కార్పొరేట్ హాస్పిటల్స్‌తో కనీస చర్చలు లేవు. అసలు కార్డ్స్ జారీ ప్రక్రియే ప్రారంభం కాలేదు! కానీ, మే నెల శాలరీ బిల్స్ నుంచి ప్రతి ఉద్యోగి జీతం నుండి 1.5 శాతం మొత్తాన్ని రాష్ట్ర అధికారులు ఏకపక్షంగా మినహాయించేశారు. ఇంతకంటే తుగ్లక్, తింగరి పని ఇంకేమైనా ఉంటుందా? పైగా, భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే... ఇద్దరి వేతనాల నుంచీ జీతం కట్ చేయడం అధికారుల బరితెగింపునకు పరాకాష్ట! సదుపాయం కల్పించకుండానే ముందస్తుగా డబ్బులు గుంజడం ఏ చట్టంలో ఉంది? ఇది అధికారుల స్వీయ పైత్యమా? లేక ప్రభుత్వం వెనుకనుండి నడిపిస్తున్న గుప్త అజెండానా? జుహూ (ఉద్యోగుల హెల్త్ స్కీం) అమలు పేరుతో ఉన్నతాధికారులు వేస్తున్న పిల్లిమొగ్గలు, తీసుకుంటున్న బాధ్యతారాహిత్య నిర్ణయాలు అంతిమంగా ప్రభుత్వ మెడకు చుట్టుకుంటున్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలి. జుహూ వెనుక జరుగుతున్న ఈ నిలువుదోపిడీపై, అధికారుల నిర్వాకంపై పూర్తిస్థాయి సమీక్ష జరిపి, తక్షణమే లోపాలను సవరించాలి. చేతిలో అధికారం ఉందని ఉద్యోగుల జేబులకు చిల్లులు పెడితే చూస్తూ ఊరుకోం! ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే.. రాష్ట్రవ్యాప్త ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తీవ్ర ఆగ్రహానికి, తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం!


మానేటి ప్రతాపరెడ్డి.

# హిర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం..

నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పేదలకు ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా మాంసం పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటారు. ఈ సందర్భంగా హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 80 గ్రామాలతో పాటు, పలు హామ్లెట్ పల్లెల్లో 4,570 కుటుంబాలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా ఖుర్బానీ మాంసాన్ని పేదలకు, ముస్లింలకు కలిపి పంపిణీ చేశామన్నారు. హజ్రత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహివ సలాంలా త్యాగాలకు స్మృతిగా సున్నత్ పై అమలు చేసి, అల్లాహ్ ను మెప్పు పొందాలని, ధనవంతుడు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాలని, అందులోని మాంసాన్ని మూడు భాగాలు చేసి, పేదలకు మాంసాన్ని పంపిణీ చేయాలని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా హిర ఫౌండేషన్ కరీంనగర్ కుల మతాలకతీతంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసంలో పేదలకు, అనాథలకు, బియ్యం, వంట సామగ్రి, బట్టలు అందించడం, బక్రీద్ మాసంలో మాంసం , సామాజిక, ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.



## రన్నింగ్ కాలమ్

మనుషులు బతికున్నప్పుడె
మంచిగ అరుసుకోవాలె
ఉన్నంతల అమ్మానాన్నల
ఆకలి తెలుసుకోవాలె

సమయమొస్తె ఎల్లిపోక
శాశ్వతంగా ఉంటరా
పోయినంక ఫొటోముందు
పెడితె మాత్రం తింటరా



-పెనుగొండ బసవేశ్వర్..

## ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన మల్లాపూర్ విద్యార్థిని



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని బి. మధుప్రియ ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పురం ఉమారాణి తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన మధుప్రియ కృషి, పట్టుదలతో చదివి ట్రిపుల్ ఐటీ బాసరలో ప్రవేశం పొందడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఆమె నిరూపించిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని మధుప్రియను గ్రామస్థులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, చక్రధర్, షఫీక్, శ్రీనివాస్ రెడ్డి, లలిత, షరీఫ్ అహ్మద్ తదితరులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు మధుప్రియ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.మధుప్రియా సాధించిన ఈ విజయం తిమ్మాపూర్ మండలానికి మరియు మల్లాపూర్ గ్రామానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

## చారిత్రక వైభవానికి ప్రతీక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం

**జనసైన్యం సిటి**



హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఆలయం సమీపంలో ఉన్న చెరువుకు కూడా "ఎల్లమ్మ చెరువు"గా నామకరణం చేయడం జరిగింది. పురాతన కాలం నుంచి వైశాఖ పౌర్ణమి నుంచి జ్యేష్ఠ పౌర్ణమి వరకు నెల రోజుల పాటు అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించబడుతోంది.జాతర సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడి బియ్యం పోయడం, బోనాలు సమర్పించడం, పట్నాలు వేసి బంధుమిత్రులతో కలిసి భోజన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. వైశాఖ పౌర్ణమి రోజున హుస్నాబాద్ పట్టణానికి చెందిన గౌడ కులస్తులు, శాశ్వత ధర్మకర్తలుగా అమ్మవారికి బాషింగాలు కట్టి జాతరను ప్రారంభిస్తారు. జ్యేష్ఠ పౌర్ణమి రోజున బాషింగాలు విప్పి జాతరను ముగిస్తారు. ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం గౌడ ధర్మకర్తలు కొనసాగిస్తున్నారు.అలాగే సంవత్సరం పొడవునా మంగళవారం, శుక్రవారం, ఆదివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.భక్తుల సౌకర్యార్థం దేవాలయ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. గతంలో భోజనాల సమయంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనగా, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో ప్రహరీ గోడ నిర్మించబడింది. అదేవిధంగా భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు మూడు షెడ్లు, శిథిలావస్థకు చేరుకున్న పోచమ్మ దేవాలయాన్ని నూతనంగా నిర్మించడం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు, దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ ద్వారా అన్నదాన మండపం నిర్మాణం, వేసవి కాలంలో జాతర జరిగే నేపథ్యంలో మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో శాశ్వత ధర్మకర్తలు పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పూదరి చంద్రమౌళి గౌడ్, మాటూరి గోపి గౌడ్, పచ్చిమట్ల శివ గౌడ్, పచ్చిమట్ల నరేష్ గౌడ్, బొమ్మగాని రజినీకాంత్ గౌడ్, బొమ్మగాని సదానందం గౌడ్, మాటూరి ప్రేమ్ కుమార్ గౌడ్, మాటూరి బాలయ్య, పచ్చిమట్ల మోహన్ గౌడ్, దేవాలయ ఈవో పి. కిషన్ రావు, ఆలయ పూజారి తాటికొండ పరమేశ్వర్, ఆలయ సిబ్బంది కుమారస్వామి, గీకురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై కాషాయం పడగ నీడ



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.

భారత రాజ్యాంగం ఈ దేశాన్ని కేవలం ఒక భూభాగంగా కాదు, అనేక భాషలు, మతాలు, సంస్కృతులు, సంప్రదాయాల సజీవ సమ్మేళనంగా ఊహించింది. స్వాతంత్ర్య పోరాటం నుంచి వచ్చిన నాయకత్వం "భిన్నత్వంలో ఏకత్వం" అనే భావనను దేశ నిర్మాణానికి పునాది చేసింది. కానీ గత 12 ఏళ్ళుగా దేశ రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తే, ఆ రాజ్యాంగ స్వప్నాన్ని క్రమంగా కుదించే ప్రయత్నం, రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయకుండానే, రాజ్యాంగ సవరణల పేరుతో బీజేపీకి పార్లమెంటులో సంపూర్ణ మెజారిటీ ఉంది కనుక ప్రతిపక్షాల అభ్యంతరాలు లెక్క చేయకుండా, చర్చలు లేకుండానే రాజ్యాంగ లక్ష్యాలు బలహీన పరిచే ఏక పక్ష నియంతృత్వ పాలన జరుగుతోందనే ఆందోళన పెరుగుతోంది. "న్యూ ఇండియా", "వికసిత్ భారత్", "సాంస్కృతిక జాతీయత" వంటి ఆకర్షణీయ నినాదాల వెనుక, ఒకే మతం, ఒకే సంస్కృతి, ఒకే రాజకీయ భావజాలాన్ని దేశంపై రుద్దే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

భారతీయ జనతా పార్టీ (బీజేపీ), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) రాజకీయ ప్రాజెక్టు కేవలం ఎన్నికల విజయాలకు మాత్రమే పరిమితం కాదు. అది భారత రాజ్యాంగం నిర్మించిన లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను క్రమంగా "హిందూ జాతీయ రాష్ట్రం" వైపు మళ్ళించే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఈ మార్పు ఒక్కరోజులో జరగలేదు. దశాబ్దాలుగా సాగుతున్న భావజాల ప్రచారం, గత చరిత్రను పునర్వ్యాఖ్యానం, మత ఆధారిత రాజకీయ సమీకరణ, మీడియా నియంత్రణ, రాజ్యాంగ సంస్థల బలహీనీకరణ---ఇవన్నీ కలిపి నేటి పరిస్థితిని తీసుకొచ్చాయి.

రాజ్యాంగం ప్రతి పౌరుడిని సమానుడిగా గుర్తిస్తే, హిందుత్వ రాజకీయాలు పౌరులను ముందుగా మత గుర్తింపుల ఆధారంగా విభజిస్తున్నాయి. "ఎవరు నిజమైన దేశభక్తులు?", "ఎవరు దేశద్రోహులు?" అనే ప్రమాదకర ప్రశ్నలను సమాజంలో నాటుతున్నాయి. ముఖ్యంగా ముస్లింలను, క్రైస్తవులను శాశ్వత అనుమానితులుగా చిత్రీకరించే రాజకీయ ప్రచారం తీవ్రంగా పెరిగింది. గోరక్షణ పేరుతో లించింగ్‌లు, "లవ్ జిహాద్" ఆరోపణలు, బుల్‌డోజర్ రాజకీయాలు, మత ప్రదర్శనల సమయంలో రెచ్చగొట్టే నినాదాలు...ఇవి అన్నీ సమాజంలో భయాన్ని, విభజనను పెంచాయి. 2024లో విడుదలైన పలు అంతర్జాతీయ నివేదికలు కూడా భారతదేశంలో మైనారిటీలపై ద్వేష ప్రసంగాలు, మతపరమైన ఉద్రిక్తతలు ఘోరంగా పెరిగినట్లు ప్రస్తావించాయి.

ప్రజాస్వామ్యంలో మీడియా ప్రజల తరపున ప్రశ్నించాలి. కానీ ప్రస్తుతం పెద్ద మీడియా సంస్థలలో అధిక భాగం అధికారానికి ప్రచార యంత్రాంగంగా మారిపోయిందనే విమర్శ బలంగా వినిపిస్తోంది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సమస్యలు, విద్యా-ఆరోగ్య సంక్షోభం వంటి అంశాల కంటే మత ఉద్రిక్తతలు, జాతీయతా భావోద్వేగాలు రెచ్చగొట్టే విధంగా, ప్రతిపక్షాలపై దాడులకే ప్రాధాన్యం పెరిగింది. సంస్కృతి పెరుగుతోంది. విశ్వవిద్యాలయాల్లో విమర్శాత్మక ఆలోచనను అణచివేయడం, విద్యార్థి ఉద్యమాలపై కేసులు పెట్టడం, చరిత్ర పుస్తకాల్లో మార్పులు చేయడం, శాస్త్రీయ దృక్పథం కంటే పురాణ రాజకీయాలను ప్రోత్సహించడం. ఇవి అన్నీ ఒక కొత్త భావజాల నియంత్రణకు సంకేతాలు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం దేశంలో ద్వేష నేరాల నమోదు, సామాజిక ఘర్షణల కేసులు పెరుగుతున్నాయనే అంశాన్ని పలు హక్కుల సంస్థలు ప్రస్తావిస్తున్నాయి. అంతర్జాతీయ పత్రికలు, మీడియా కూడా ఈ విషయం పై అనేక సార్లు వ్యాఖ్యానించాయి. ఆర్థిక రంగంలో కూడా "వికాసం" అనే ప్రచారం వెనుక తీవ్రమైన అసమానతలు పెరుగుతున్నాయి. ఒకవైపు ప్రపంచంలోనే అత్యంత ధనికుల జాబితాలో భారత కార్పొరేట్ వర్గాలు వేగంగా ఎదుగుతుండగా, మరోవైపు నిరుద్యోగం యువతను తీవ్ర నిరాశలోకి నెట్టింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్



2025 వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో భారతదేశం 157వ స్థానంలో ఉండటం యాదృచ్ఛికం కాదు. ఇది మీడియా స్వేచ్ఛ పరిస్థితిపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. స్వతంత్ర సంస్థల బలహీనీకరణ కూడా ఆందోళనకర అంశం. ఎన్నికల కమిషన్, దర్యాప్తు సంస్థలు, గవర్నర్ వ్యవస్థ, రాజ్యసభ చైర్మన్ పదవి, పార్లమెంట్ లో చర్చలు జరగకుండా స్పీకర్ కూడా అధికార పార్టీ ప్రతినిధిగా వ్యవహరించే పరిస్థితి. స్పీకర్ , రాజ్యసభ చైర్మన్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టే పరిస్థితి. ఇవన్నీ, క్రమంగా కార్యనిర్వాహక అధికారానికి అనుకూలంగా మారుతున్నాయనే విమర్శ ఉంది. పార్లమెంట్‌లో కీలక చట్టాలు సరైన చర్చ లేకుండానే ఆమోదం పొందడం, ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్‌లు, దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై వినియోగించి వారిని లోబర్చుకోవటండం, మూకుమ్మడిగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించటం, లొంగని వారిపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి, అక్రమ కేసుల్లో ఇరికించి వేధింపులకు గురి చేయటం, కొందరిని ఏళ్ళ తరబడి జేళ్ళలో మగ్గేలా ఊపా చట్టం ప్రయోగించటం బీజేపీకి ఆనవాయితీగా వస్తుంది. ఇలా బీజేపీ ప్రజాస్వామ్య సమతౌల్యాన్ని దెబ్బతీస్తోంది. "ఎలక్టోరల్ బాండ్స్" వ్యవహారం ద్వారా రాజకీయ నిధుల గోప్యత పెరగడం, కార్పొరేట్-రాజకీయ సంబంధాలపై అనుమానాలు మరింత బలపడ్డాయి. సుప్రీంకోర్టు కూడా ఎలెక్టోరల్ బాండ్లు ద్వారా అధికార పార్టీకి ఎక్కువ చేకూరింది.ఇది సరైంది కాదు అని మాత్రమే వ్యాఖ్యానించింది.కానీ ఆ అక్రమ ధనాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొనేలా తీర్పు చెప్పలేకపోయింది.

ఇంకా ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, రాజ్యాంగ విలువల స్థానంలో "భక్తి రాజకీయాలు" రావడం. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహంగా చూపించే ఎకానమీ (సీఎంఐఈ) గణాంకాల ప్రకారం యువ నిరుద్యోగం ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. వ్యవసాయ సంక్షోభం, చిన్న వ్యాపారాల క్షీణత, ప్రైవేటీకరణ వేగం సామాన్య వర్గాల జీవనాన్ని మరింత అస్థిరం చేశాయి. అయినప్పటికీ, మత-జాతీయతా ప్రచారం ఈ ఆర్థిక ప్రశ్నలను వెనక్కి నెట్టింది.

ఆరెస్సెస్ భావజాలం భారతదేశాన్ని ఒక సాంస్కృతిక ఏకరూపత వైపు తీసుకెళ్లాలని చూస్తోంది. కానీ భారతదేశం అసలు బలం దాని వైవిధ్యం. తమిళుడు, తెలుగు వాడు, బెంగాలీ, కాశ్మీరీ, ఆదివాసి, దళితుడు, ముస్లిం, సిక్కు, క్రైస్తవుడు...అందరూ సమానంగా ఈ దేశ యజమానులనే భావన రాజ్యాంగ ఆత్మ. ఒకే మతం ఆధారంగా జాతీయతను నిర్వచించే ప్రయత్నం దేశ సమగ్రతకే ప్రమాదకరం.

ఇది కేవలం ఒక పార్టీపై విమర్శ కాదు. ఇది భారత ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ఉన్న ఆందోళన. ఎందుకంటే ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో పూర్తికాదు. స్వేచ్ఛా మీడియా, స్వతంత్ర సంస్థలు, భిన్నాభిప్రాయాల గౌరవం, మైనారిటీల భద్రత, రాజ్యాంగ నైతికత... ఇవన్నీ కలిసి ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తాయి. ఇవి బలహీనపడితే పేరుకే ఎన్నికలు క్రమంగా జరుగుతున్నా ప్రజాస్వామ్య ఆత్మ ఖాళీ అవుతుంది. భారతదేశం నేడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. రాజ్యాంగం చూపించిన సమానత్వ మార్గమా? లేక మత ఆధారిత ఆధిపత్య రాజకీయాల మార్గమా? అన్న ప్రశ్న దేశం ముందుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కేవలం కోర్టులు, చట్టాలు మాత్రమే కావు. ప్రజల అప్రమత్తత, ప్రశ్నించే ధైర్యం, భిన్నత్వాన్ని గౌరవించే సంస్కృతి కూడా అంతే ముఖ్యం. లేకపోతే "న్యూ ఇండియా" అనే నినాదం వెనుక రాజ్యాంగ భారతదేశం నెమ్మదిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.